మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక





Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944

vkdvijay09@gmail.com



ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 67 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | గురువారం 6 మార్చి 2025 | వెల : 2-00


# భూ ఆక్రమణ నిషేధ బిల్లు ఆమోదించండి



## అమిత్‌షాకు చంద్రబాబు వినతి.. నిర్మల, నితిన్ గడ్కరీలతోనూ సీఎం చంద్రబాబు భేటీ

## అమరావతికి 8 వరుసల ఓఆర్ఆర్‌ను ఆమోదించాలని అభ్యర్థన



- నదుల అనుసంధానానికి కేంద్ర సహకారం కోరిన సీఎం
- అభివృద్ధి, ఆదాయం, సంపద సృష్టి.. సంక్షేమం.. ఇదే మా విధానం
- పోలవరం-బనకచర్ల అనుసంధానంలో వేరే రాష్ట్రాల పాత్ర లేదు
- ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక పీడీ కేసులు
- ప్రతి పది కేసుల్లో ఆరు భూ వివాదాలవే: సీఎం

**స్వర్ణసాగరం ఢిల్లీ**

ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ నిషేధం చట్టంతో రాష్ట్రంలో భూ ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామని ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రకటించారు. జగన్ ఐదేళ్ల పాలన లో విచ్చలవిడిగా భూ ఆక్రమణలు జరిగా యని, చివరికి అటవీ భూములను సైతం వదల్లేదని చెప్పారు. ప్రైవేటు భూములను బలవం తంగా 22ఏ జాబితాలో చేర్చారని విమర్శించారు. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును అసెంబ్లీ, మండలి ఆమోదించాయని.. కేంద్రం కూడా ఆమోద ముద్ర వేయాలని కోరారు. -మిగతా3లో

## జగన్‌ను క్షమించి వదిలేస్తున్నా..

- ప్రతిపక్ష హోదాపై తనపైనే అసత్య ప్రచారం
- తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు రూలింగ్ ఇవ్వాలని నిర్ణయించా కాని..
- అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**స్వర్ణసాగరం అమరావతి**

ప్రతిపక్ష హోదాపై నిరాధార ఆరోపణలతో వైకాపా ఎమ్మెల్యే జగన్ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. బుధవారం సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష హోదాపై వైకాపా ఎమ్మెల్యే జగన్ హైకోర్టుకు కూడా వెళ్లారు. న్యాయ ప్రక్రియ కొలిక్కి వచ్చేవరకు వేచి చూద్దామకున్నా. ఇటీవల జగన్, వైకాపా సభ్యులు చేసిన వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి. ఎంతటివారిపైనైనా అసత్యాలు ప్రచారం చేసే ధోరణితో జగన్ వ్యవహరిస్తున్నారు. వారు చేస్తున్న ఆరోపణలు గందరగోళానికి దారి తీస్తున్నాయి. స్పీకర్‌కు - మిగతా3లో



## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 జరిమానా..

- స్వాతంత్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రాహుల్‌పై పరువు నష్టం దావా కేసు
- లక్నోలోని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సి ఉంది.
- కానీ రాహుల్ కోర్టు విచారణకు గైర్హాజరయ్యారు.
- ఏప్రిల్ 14న కోర్టు విచారణకు తప్పని సరిగా హాజరు కావాల్సిందేనని ఆదేశాలు

# నిందలు కాదు మీరేం చేశారో చెప్పండి

## వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి



**స్వర్ణసాగరం అమరావతి**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైసిపిపై నిందలు మోపడం తప్ప వారిచ్చిన హామీలు ఏమి నెరవేర్చారో చెప్పడం లేదని మాజీ సిఎం, వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బడ్జెట్‌లోనూ, గవర్నర్ ప్రసంగం లోనూ పరనింద, ఆత్మస్తుతి మాత్రమే సాగిందన్నారు. సూపర్‌సిక్స్‌తో పాటు మ్యానిఫెస్టోలో 143 హామీల గురించి అడిగితే సమాధానం రాదని, అబద్ధం, మోసం తప్ప చంద్రబాబుకు మరొకటి తెలియదని చెప్పారు. తొమ్మిది నెలల పాలనలో నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చి నట్లు గవర్నర్‌తోనూ చెప్పించారని అన్నారు. మ్యానిఫెస్టోలో చెప్పిన మూడువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ఎగ్గొట్టడం కోసమే తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. వైసిపి హయాంలో 6.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ఎంఎస్ఎంఈ సెక్టార్లో 32,79, 970 ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు. 18 ఏళ్ల నుండి 60 ఏళ్ల వయస్సున్న మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నా ఇవ్వలేదని తెలిపారు. వారిచ్చిన హామీని నెరవేర్చాలంటే రూ.32, 400 కోట్లు కావాలని, బడ్జెట్లో రూపాయి కేటాయించలేదన్నారు. ఉచిత బస్సు పథకానికి రూ.3500 కోట్లు అవుతుందని, దానికీ నిధులు లేవని పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు రూ.79,867 కోట్లు కావాలని, బడ్జెట్లో కేటాయించింది రూ.17,179 కోట్లు మాత్రమేనని చెప్పారు ఉద్యోగులకు ఇచ్చే డిఏ పెండింగ్ ఉన్నా ఇవ్వడం లేదని అన్నారు. - మిగతా3లో

# మళ్లీ వార్తల్లోకి బోఫోర్స్ కేసు



- కుంభకోణం రూ.64 కోట్లు..
- దర్యాప్తుకు రూ.250 కోట్లు..
- బోఫోర్స్ లంచం కుంభకోణం దర్యాప్తులో ఇది కొత్త మలుపు
- దర్యాప్తు పునఃప్రారంభించేందుకు సీబీఐ రంగం సిద్ధం
- తాజాగా, మైఖేల్ హెర్ష్‌మన్ నుంచి సాక్ష్యం సేకరించేందుకు కీలక ముందడుగు

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు

- ఖరారు చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్
- ఎన్నికైన తర్వాత మంత్రి పదవి



**స్వర్ణసాగరం అమరావతి**

జనసేన పార్టీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే కోటా అభ్యర్థిగా నాగబాబు పేరును ఖరారు చేశారు. ఈ మేరకు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ బుధవారం అధికారికంగా ప్రకటించారు. కొద్దిరోజుల కిందట ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో రెండు తెదేపా, ఒకటి భాజపా తీసుకున్నాయి. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక సమయంలో నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోబోతున్నట్లు తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించారు. పవన్ కల్యాణ్ కోరిక మేరకు తొలుత ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానం ఆయన కోసం కేటాయించారు.

# దిగొచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ

**న్యూయార్క్ :** ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ అమెరికాతో ఖనిజాల, భద్రతా ఒప్పందంపై సంతకం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బలమైన నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. శుక్రవారం శ్వేతసౌధంలో ట్రంప్‌తో తన సమావేశం నిరాశపరిచిందని వోలోడిమిర్ జెలెన్స్కీ అంగీకరించారు. అయితే ఆయన మరోసారి ఉక్రెయిన్ పట్ల తన నిబద్ధతను వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ జావెలిన్ క్షిపణులను ఇచ్చినందుకు ట్రంప్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సరైన సమయమని, పరిస్థితులను చక్కదిద్దేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఉక్రెయిన్ శాంతి కోస తన నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించాలనుకుంటున్నట్లు వోలోడిమిర్ జెలెన్స్కీ ఒక ప్రకటనలో తెలిపారు. 'మనలో ఎవరూ అంతులేని యుద్ధాన్ని కోరుకోరు. శాశ్వతంగా శాంతిని తీసుకురావడానికి ఉక్రెయిన్ త్వరలో చర్చలకు కూర్చోవడానికి సిద్ధంగా ఉంది. శత్రుత్వానికి ముగింపు పలికేందుకు సత్వర చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం. మొదటి దశలో ఖైదీల విడుదల, వైమానిక దాడులను ఆపేందుకు కాల్పుల విరమణ



ఉంటుంది. రష్యా కూడా అదే పని చేస్తే యుద్ధాన్ని చల్లార్చవచ్చు. తదుపరి చర్యల కోసం వేగంగా పనిచేయాలని మేం కోరుకుంటున్నాం. బలమైన తుది ఒప్పందాన్ని అంగీకరించడానికి యూఎస్‌తో కలిసి పనిచేస్తాం.' అని చెప్పారు.వోలోడిమిర్ జెలెన్స్కీ అమెరికా మద్దతును ప్రశంసించారు. ఉక్రెయిన్ సార్వభౌమత్వం, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి యూఎస్ ఎంత దోహదం చేసిందో మేం నిజంగా అభినందిస్తున్నామన్నారు. అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్‌కు జావెలిన్ క్షిపణులను అందించినప్పుడు పరిస్థితులు మారిన క్షణాన్ని మనం మర్చిపోలేమన్నారు.వోలోడిమిర్ జెలెన్స్కీ ఖనిజ, భద్రతా ఒప్పందం గురించి మాట్లాడుతూ.. 'ఉక్రెయిన్ ఏ సమయంలోనైనా, ఏ సౌకర్యవంతమైన ఫార్మాట్లోనైనా దానిపై సంతకం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ఒప్పందాన్ని మరింత భద్రత, దృఢమైన భద్రతా హామీల దిశగా ఒక అడుగుగా మేం భావిస్తున్నాం. ఇది సమర్థవంతంగా పనిచేస్తుందని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.' అని చెప్పారు.అయితే సైనికపరంగా ఉక్రెయిన్‌కు వెళ్లాల్సిన సాయాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. తనతో చర్చలు విఫలమైన తర్వాత ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అయితే దీని తర్వాత కొన్ని గంటల్లోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ దిగివచ్చారు. తమ దేశంలో ఖనిజాలు తవ్వుకునేందుకు ఒప్పందానికి సిద్ధమేనని చెప్పారు.

# మళ్లీ వార్తల్లోకి బోఫోర్స్ కేసు..

బోఫోర్స్ ముడుపుల కుంభకోణం దర్యాప్తు పునఃప్రారంభించేందుకు సీబీఐ రంగం సిద్ధం చేసింది. బోఫోర్స్ లంచం కుంభకోణం దర్యాప్తులో ఇది కొత్త మలుపు కానుంది. ఈ కుంభకోణంలో కీలక సమాచారం సేకరించేందుకు సీబీఐ అమెరికన్ ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ మైఖేల్ హెర్ష్మన్‌ను గతంలోనే అభ్యర్థించగా అతడు సానుకూలంగా స్పందించాడు. అనంతరం దీనికి సంబంధించి సీబీఐ అమెరికా అధికారులకు పలుమార్లు లేఖలు పంపినా స్పందన రాలేదు. తాజాగా, మైఖేల్ హెర్ష్మన్ నుంచి సాక్ష్యం సేకరించేందుకు కీలక ముందడుగు పడింది. ఇటీవల భారత హోంశాఖ నుంచి అమెరికాకు న్యాయపరమైన అభ్యర్థన లేఖ (లెటర్ రొటేటరీ) పంపేందుకు సీబీఐకి అనుమతి లభించింది. 1980ల నాటి బోఫోర్స్ కుంభకోణం అప్పట్లో దేశంలో అతిపెద్ద సంచలనం. తరచూ దేశ రాజకీయాల్లో వినిపిస్తూనే ఉంటుంది. 39 సంవత్సరాల క్రితం జరిగిన ఈ దర్యాప్తు ఏళ్ల తరబడి నత్తనడకన సాగుతూనే ఉంది. అయితే, తాజాగా ఈ కేసు మళ్లీ వార్తల్లోకెక్కింది. 2017లో ఫెయిర్‌ఫాక్స్ గ్రూప్ చీఫ్ మైఖేల్ హెర్ష్మన్ భారతదేశాన్ని సందర్శించినపుడు బోఫోర్స్ కుంభకోణంపై కీలక సమాచారం వెల్లడించారు. విదేశాల్లోని భారతీయులు కరెన్సీ నియంత్రణ చట్టాలను ఉల్లంఘించడంతో.. మనీలాండరింగ్ కేసును దర్యాప్తు చేయడానికి 1986లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తనను నియమించిందని మైఖేల్ హెర్ష్మన్ పేర్కొన్నారు. అప్పటి కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవంం%) ప్రభుత్వం ఈ కుంభకోణం దర్యాప్తును పక్కదారి పట్టించిందని.. బోఫోర్స్ కేసుకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని సీబీఐతో పంచుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మైఖేల్ హెర్ష్మన్ ఆరోపణల ఆధారంగా సీబీఐ తిరిగి ఈ కేసు దర్యాప్తు చేపట్టింది.

**దేశ రాజకీయాల్లో కలకలం రేపిన బోఫోర్స్..**




బోఫోర్స్ కుంభకోణం 1980లలో వెలుగులోకి వచ్చింది. ఆ సమయంలో కేంద్రంలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నారు. ఈ కుంభకోణం బయటపడిన తర్వాత రాజకీయంగా తీవ్ర కలకలం చెలరేగింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్వీడిష్ కంపెనీ బోఫోర్స్‌తో 400 155 ఎం.ఎం. హోవిట్జర్ తుపాకుల కోసం రూ.1,437 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో రూ.64 కోట్ల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కుంభకోణం రూ.64 కోట్లు అయితే దర్యాప్తుకే రూ.250 కోట్లు ఖర్చు చేసింది కేంద్ర దర్యాప్తు సంస్థ. అయినా, ఈ కేసులో లంచాలు చెల్లించినట్లు నిరూపించలేకపోవడంతో.. 2004లో ఢిల్లీ హైకోర్టు తన తీర్పులలో ఒకదానిలో బోఫోర్స్ కేసులో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని నిర్దోషిగా ప్రకటించింది. ఈ ఒప్పందంలో మధ్యవర్తి ఒట్టావియో క్వాట్రోచీని కూడా 2011లో కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. 2018లో సీబీఐ ఈ తీర్పులను సుప్రీంలో సవాల్ చేయగా తిరస్కరించింది. కాగా, అజయ్ అగర్వాల్ అనే న్యాయవాది 2005లో వేసిన పిటిషన్‌పై దర్యాప్తు సాగుతూ ఉంది.జ

# ట్రంప్‌ను మించిన సెక్యూరిటీతో ధ్యాన కేంద్రానికి కేజ్రీవాల్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల బహిరంగంగా ఎక్కువగా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన పంజాబ్ రాష్ట్రం హోషియార్‌పూర్‌లోని "విపశ్యన" ధాన్య కేంద్రంలో బుధవారం నుంచి పదిరోజులు పాటు పాల్గొంటున్నారు. తాజాగా ఆయన 'విపశ్యన' ట్రిప్ సైతం రాజకీయ విమర్శలకు దారితీసింది. చుట్టూ కంచుకోట లాంటి భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ఆయన ధ్యాన కేంద్రానికి వెళ్లడం ఈ విమర్శలకు కారణమైంది. సామాన్యుడనని చెప్పుకుని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ అసలు రూపం మరోసారి బయటపడిందంటూ దీనిపై విపక్షాలు మండిపడుతున్నాయి.

**ట్రంప్‌ను మించిపోయారు**

కేజ్రీవాల్ ట్రిప్ కోసం ఏర్పాటు చేసిన భారీ భద్రతపై ఆప్ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చురకలు వేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భద్రతతో కేజ్రీవాల్ భద్రతను పోల్చారు. "వీఐపీ సంస్కృతి అంటూ యావత్ ప్రపంచాన్ని ఆడిపోసుకున్న కేజ్రీవాల్ ఈరోజు డొనాల్డ్ ట్రంప్‌కు మించి సెక్యూరిటీ కవర్‌తో తిరిగుతున్నారు" అంటూ ఆమె ట్వీట్ చేశారు.

**వీఐపీ మహారాజా**

కేజ్రీవాల్ 'వీఐపీ మహారాజా'లా తిరుగుతున్నారంటూ బీజేపీ నేత, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సర్సా వ్యాఖ్యానించారు. ఒకప్పుడు వేగనార్‌లో తిరుగుతూ సాధారణ వ్యక్తిలా నటించిన కేజ్రీవాల్ ఇప్పుడు విపస్యనా ధ్యానకేంద్రానికి భారీ మందీమార్బలంతో వెళ్లడాన్ని ప్రశ్నించారు. ఆయన కాన్వాయ్‌లో బుల్లెట ప్రూఫ్ ల్యాండ్ క్రూయెజర్, 100 మందికి పైగా పంజాబ్



పోలీసు కమెండోలు, జామర్లు, అంబులెన్సులు ఉన్నాయి. ఇదంతా విపాస్యనా కేంద్రానికి ధ్యానం కోసం వెళ్లేందుకు వీఐపీ మహారాజా ట్రీట్‌మెంట్. ఆప్ అసలు రూపం ఏమిటో బయటపడింది. వంచన, హిపోక్రసీ మరోసారి వెల్లడైంది.. అని అన్నారు.

**వంతపాడిన కాంగ్రెస్**

కేజ్రీవాల్ వీఐపీ కల్చర్‌పై కాంగ్రెస్ పార్టీ సైతం విమర్శలు గుప్పించారు. కేజ్రీవాల్ అధికార దాహం గురించి తాను పదేళ్లుగా చెబుతూనే ఉన్నానని, నిరాడంబరత అనేది కేవలం ఒక నాటకమని, అధికారంలోకి వచ్చాక ఆయన విలాసాలకు అంతుండదని కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ అన్నారు. మెడిటేషన్ సెంటర్‌కు 100 వాహనాలతో కూడిన కాన్వాయ్‌లో కేజ్రీవాల్ వెళ్లడాన్ని ఆయన నిలదీశారు. కాగా, కేజ్రీవాల్ తన భార్య సునీతతో కలిసి ఈనెల 15 వరకూ ధ్యాన కేంద్రంలో ఉంటారు.

## కుటుంబం తలరాత మార్చిన 'కుంభమేళా'.. 30 కోట్లు సంపాదన

**లక్నో:** ఇటీవల ముగిసిన మహాకుంభమేళా నిర్వహణపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న వేళ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దీటుగా బదులిచ్చారు. పడవలు నడిపే కుటుంబాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదని సమాజ్‌వాదీ పార్టీ చేసిన విమర్శకు రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో సీఎం యోగి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా సీఎం యోగి మాట్లాడుతూ..'45 రోజులపాటు కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన సనాతన ఆధ్యాత్మిక వైభవం మహాకుంభ్‌మేళా. ప్రయాగ్‌రాజ్‌లో ఒక కుటుంబం విజయగాథ చెప్తా. ఆ కుటుంబానికి 130 పడవలు ఉన్నాయి. 45 రోజుల కుంభమేళా రోజుల్లో ఈ కుటుంబం ఏకంగా రూ.30 కోట్ల లాభాలను కళ్లజూసింది. అంటే ఒక్కో బోటు రూ.23 లక్షల లాభాల తెచ్చింది. రోజుల లెక్కన చూస్తే ఒక్కో బోటు నుంచి రోజుకు రూ.50,000 నుంచి రూ.52,000 లాభం వచ్చింది' అని అన్నారు. ఇదే సమయంలో కుంభమేళా వివరాలను యోగి వెల్లడించారు. ఒక్క తొక్కిసలాట ఘటన తప్పితే 45 రోజుల్లో ఏకంగా 66 కోట్ల మంది భక్తులు సంతోషంగా మేళాకు వచ్చి వెళ్లారు. ఒక్క నేరం జరగలేదు. మహిళలపై వేధింపులు, కిడ్నాప్, దోపిడీ, హత్య ఘటన ఒక్కటి కూడా జరగలేదు అని అన్నారు.

వేల కోట్లు పెడితే లక్షల కోట్ల వ్యాపారం..

కుంభమేళాకు ఏర్పాట్లు, రక్షణ, భద్రత తదితరాల కోసం అయిన మొత్తం ఖర్చు రూ.7,500 కోట్లు. 200కుపైగా రోడ్లను వెడల్పు చేశాం. 14 ఫ్లైఓవర్లు కట్టాం. 9 అండర్‌పాస్‌లు నిర్మించాం. 12 కారిడార్లను సిద్ధంచేశాం. దీంతో పలు రంగాల్లో మొత్తంగా ఏకంగా రూ.3 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది. హోటల్ రంగంలో రూ.40,000 కోట్ల వ్యాపారం జరిగింది. ఇక ఆహారం, నిత్యావసరాల విభాగంలో రూ.33,000 కోట్లు, రవాణారంగంలో రూ.1.5 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది.

## ఇండియాను 'హిందియా' గా మార్చే ప్రయత్నం.. కేంద్రంపై నటుడు కమల్‌హాసన్ ఫైర్

త్రిభాషా విధానంపై కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య గత కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. ఈ వివాదంపై తాజాగా 'మక్కల్ నీది మైయం పార్టీ అధ్యక్షుడు, నటుడు కమల్ హాసన్ స్పందించారు. ఇండియాను 'హిందియా గా ప్రయత్నం



జరుగుతోందంటూ ఆయన కేంద్రంపై విమర్శలు గుప్పించారు. అన్ని రాష్ట్రాలు హిందీలో మాట్లాడేలా చేసి, ఎన్నికల్లో మెజారిటీ సాధించాలని కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మనందరం ఇండియా గురించి ఆలోచిస్తుంటే వారు మాత్రం హిందియా గురించి ఆలోచిస్తున్నారని కేంద్రంలోని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. డీలిమిటేషన్, భాషా అంశాలపై బుధవారం తమిళ పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రానికి పంపాయి. 1971 జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం స్టాలిన్ అభ్యర్థించారు. ఈ సమావేశంలోనే కమల్ హాసన్ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు.

## మహిళ చేతి గాజు చోరీకి డీఎంకే నేత యత్నం..



చెన్నై: ప్రతిజ్ఞ సందర్భంగా మహిళ చేతికి ఉన్న గాజును దొంగిలించేందుకు ఒక నేత ప్రయత్నించాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అధికార పార్టీపై విమర్శలు వెల్లువెత్తాయి. తమిళనాడులోని నీలగిరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కూనూర్ మున్సిపల్ కౌన్సిల్‌లోని డీఎంకే సభ్యులు హిందీకి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా 25వ వార్డు డీఎంకే కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ఒక మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించాడు. ఆమె చేతికి ఉన్న గాజు బయటకు తీసేందుకు, చోరీకి ప్రయత్నించాడు. గమనించిన ఆ కౌన్సిలర్ పక్కన ఉన్న సభ్యురాలు పలుమార్లు అతడ్ని వారించింది. కాగా, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేశారు. అధికార డీఎంకే పార్టీపై ఆయన మండిపడ్డారు. 'కూనూర్ మున్సిపల్ కౌన్సిల్‌లోని 25వ వార్డు డీఎంకే కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, హిందీ వ్యతిరేకత ముసుగులో గాజు దొంగిలించారు. దొంగలను, డీఎంకేను ఎప్పటికీ వేరు చేయలేం' అని ఆరోపించారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో డీఎంకేపై విమర్శలు వెల్లువెత్తాయి. హిందూ సాంస్కృతి, మతపరమైన అంశాలను ద్రవిడ ఉద్యమం దొంగిలించిందని ఒకరు విమర్శించారు. 'ద్రవిడులు దొంగలు. హిందూ దేవాలయాలు, సంగీతం, నృత్యం, సాహిత్యం ద్రావిడ కళగా మారాయి. తిరువల్లువ నాయనార్‌ను కూడా దొంగిలించారు. మతేతర పండుగగా పొంగల్ మారింది' అని ఒకరు ఆరోపించారు. కాగా, డీఎంకేలో నైతికత లోపించిందని, ఆ పార్టీ నేతలు అవినీతిపరులని మరొకరు విమర్శించారు. మిగతా పార్టీల నేతలు పది శాతం మాత్రమే మహిళలతో తప్పుగా ప్రవర్తిస్తే, డీఎంకేలో 90 శాతం మంది ఇలా దారుణంగా ప్రవర్తిస్తారని ఆరోపించారు. పార్టీ సభ్యురాలి పట్ల ఆ నేత అనుచితంగా ప్రవర్తించడంపై డీఎంకే ఎంపీ కనిమొళిని ఒకరు ప్రశ్నించారు. 'మహిళల చేతులతో ఆడుకునే వారి చేతులు నరకాలి. ఎలాంటి భయం లేకుండా బహిరంగంగా స్త్రీ చేయి పట్టుకునే ధైర్యం అతడికి ఎలా వచ్చింది?' అని మండిపడ్డారు.


## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 జరిమానా..



**లక్నో:** లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీకి కోర్టు ఫైన్ విధించింది. స్వాతంత్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రాహుల్‌పై పరువు నష్టం దావా కేసు నమోదైంది. అయితే, ఈ కేసు విచారణలో భాగంగా రాహుల్ గాంధీ లక్నోలోని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సి ఉంది. కానీ రాహుల్ కోర్టు విచారణకు గైర్హాజరయ్యారు. రాహుల్ తీరుపై ఏసీజేఎం న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.200 ఫైన్ విధించారు. ఇదే కేసులో ఏప్రిల్ 14న కోర్టు విచారణకు తప్పని సరిగా హాజరు కావాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు.

## పండుగ వేళ ప్రయాణికులకు గుడ్ న్యూస్..

హోలీ పండుగను దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ రంగులు జల్లుకుంటూ ఎంతో సంతోషంగా దీనిని జరుపుకుంటారు. ఈ పండుగ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పారు. ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటన



విడుదల చేశారు. దీని వల్ల సులభంగా ట్రైన్ టికెట్లు పొందే అవకాశం ఉంటుంది. ఇంతకీ ఏ ఏ రూట్లలో ఈ స్పెషల్ ట్రైన్స్ ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.. హనుమకొండ జిల్లాలోని కాజీపేట మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి కాజీపేట మీదుగా ఢిల్లీ హజరత్ నిజాముద్దీన్ కు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. ఈ నెల 6 నుంచి 18వ తేదీ వరకు ఈ స్పెషల్ ట్రైన్స్ నడిపించనున్నారు. 07707 నెంబర్ తో గల రైలు ఈ నెల 6, 12, 16వ తేదీల్లో చర్లపల్లిలో రాత్రి 8.45 గంటలకు బయలుదేరి నిజాముద్దీన్‌కు 8,14,18వ తేదీల్లో తెల్లవారుజామున 1. 30 గంటలకు చేరుకుంటుందని ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8, 14, 18వ తేదీల్లో 07708 నెంబర్ గల రైలు హాజరత్ నిజాముద్దీన్‌లో తెల్లవారుజామున 3.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుందని తెలిపారు. కాజీపేట, రామగుండం, మంచిర్యాల జిల్లా, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, చంద్రపూర్, నాగపూర్, రాణి కమలపాటి, బీనా, ఝాన్సీ, అగ్రకాంట్, పాల్వాల్ రైల్వే స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. ఈ ట్రైన్‌లో సెకండ్ ఏసి, థర్డ్ ఏసీ స్లీపర్ బోగీలో ఉంటాయి.

మా బలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2018/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# నిందలు కాదు మీరేం చేశారో చెప్పండి

-మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైసిపిపై నిందలు మోపడం తప్ప వారిచ్చిన హామీలు ఏమి నెరవేర్చారో చెప్పడం లేదని మాజీ సిఎం, వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బడ్జెట్‌లోనూ, గవర్నర్ ప్రసంగంలోనూ పరనింద, ఆత్మస్తుతి మాత్రమే సాగిందన్నారు. సూపర్‌సిక్స్‌తో పాటు మ్యానిఫెస్టోలో 143 హామీల గురించి అడిగితే సమాధానం రాదని, అబద్ధం, మోసం తప్ప చంద్రబాబుకు మరొకటి తెలియదని చెప్పారు. తొమ్మిది నెలల పాలనలో నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్ల గవర్నర్‌తోనూ చెప్పించారని అన్నారు. మ్యానిఫెస్టోలో చెప్పిన మూడువేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ఎగ్గొట్టడం కోసమే తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. వైసిపి హయాంలో 6.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ఎంఎస్‌ఎంఈ సెక్టార్లో 32,79,970 ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు. 18 ఏళ్ల నుండి 60 ఏళ్ల వయస్సున్న మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్నా ఇవ్వలేదని తెలిపారు. వారిచ్చిన హామీని నెరవేర్చాలంటే రూ.32,400 కోట్లు కావాలని, బడ్జెట్లో రూపాయి కేటాయించలేదన్నారు. ఉచిత బస్సు పథకానికి రూ.3500 కోట్లు అవుతుందని, దానికీ నిధులు లేవని పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ పథకాల అమలుకు రూ.79,867 కోట్లు కావాలని, బడ్జెట్లో కేటాయించింది రూ.17,179 కోట్లు మాత్రమేనని చెప్పారు ఉద్యోగులకు ఇచ్చే డిఏ పెండింగ్ ఉన్నా ఇవ్వడం లేదని అన్నారు. పైగా ఉద్యోగుల జీతాల వ్యయం తగ్గించారని అన్నారు. చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరులో వైసిపి వారికి ఏపథకాలు ఇవ్వొద్దని



చంద్రబాబు చెప్పారని, రాజ్యాంగానికి లోబడి ప్రమాణం చేసి ఇప్పుడు దారుణమైన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రిగ్గింగ్ చేయడం చంద్రబాబుకే చెల్లిందని ఆయన అన్నారు. శ్రీకాకుళంలో టీచర్లు గట్టిగా బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ప్రతిపక్ష హెూదాకు సీట్ల సంఖ్యకూ సంబంధం లేదని, అయినా ప్రభుత్వం మొండివాదన చేస్తోందని అన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ కార్పొరేటర్‌కు ఎక్కువ, ఎమ్మెల్యేకు తక్కువని ఒక ప్రశ్నకు జవాబుగా జగన్ మోహన్‌రెడ్డి చెప్పారు. ఆయనకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

# భూ ఆక్రమణ నిషేధ బిల్లు ఆమోదించండి

-మొదటిపేజీ తరువాయి



బుధవారం ఢిల్లీలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో సీఎం భేటీ అయ్యారు. దేశ, రాష్ట్ర రాజకీయాలు, ఎన్డీఏ పాలన, ఆంధ్రప్రదేశ్‌కు చేయూత తదితర అంశాలపై గంటకు పైగా చర్చించారు. తర్వాత ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో.. కేంద్ర మంత్రులతో చర్చించిన అంశాలను వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ ఆక్రమణలు, అక్రమాలు, దందాను కేంద్రం దృష్టికి తీసుకెళ్లానని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలోని పది కేసులు నమోదైతే అందులో 6 కేసులు భూ వివాదాలకు సంబంధించినవే ఉంటున్నాయని చెప్పారు. భూ వివరాల కంప్యూటరీకరణ ప్రక్రియలో సరైన తనిఖీ, నియంత్రణ లేకపోవడం వల్ల పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని, ప్రైవేటు భూములను కూడా 22ఏ కింద చేర్చారని అన్నారు. రాష్ట్రంలో గంజాయి రవాణాపై చర్యలు తీసుకుంటున్నట్లు అమిత్ షా దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. గంజాయి సాగును సమర్థంగా నియంత్రించేందుకు ఈగల్ దళాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించగా, అమిత్ షా ప్రశంసించారని తెలిపారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలపై ఆయనతో చర్చించానని, ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్డీఏ ఎలా ముందుకెళ్లాలనే అంశం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చిందన్నారు. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అంశంపై చర్చ జరిగిందన్నారు. గుజరాత్‌లో ఇదే తరహా బిల్లును విజయవంతంగా అమలు చేశారని, ఏపీ బిల్లును కూడా త్వరగా ఆమోదించాలని కోరినట్లు చెప్పారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకొస్తున్నామన్నారు. రెండు బిల్లుల గురించి చర్చించానని, అమిత్ షా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

**ఆర్థిక పునరుజ్జీవనానికి చేయూతనివ్వండి...**

అభివృద్ధి, సంపద సృష్టి, ఆదాయం పెంపొందించడం, సంక్షేమం అనేది తమ ప్రభుత్వ విధానమని సీఎం పునరుద్ఘాటించారు. 'సంపద సృష్టించలేని వాడికి సంక్షేమం పేరుతో పంపకం చేసే హక్కు లేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చించా. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల రుణాలు, బకాయిల భారం తమపై మోపిన విషయాన్ని వివరించా. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, అయినప్పటికీ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్ధి రేటు ఎలా పుంజుకుందో తెలియజెప్పా. మొత్తమ్మీద వృద్ధి రేటు 12.94 శాతం ఉంటే అందులో ఒక్క వ్యవసాయ రంగంలోనే 15.86 శాతం వృద్ధిని నమోదు చేశాం. సేవా రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రుణాలపై ఆధారపడకుండా సంపదను సృష్టించడానికి స్థిరంగా 15 శాతం వృద్ధి రేటు సాధించాలి' అని స్పష్టం చేశారు. నదుల అనుసంధానంతో నీటి భద్రత...: జలవనరుల నిర్వహణ తమ చర్చల్లో మరో ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి తెలిపారు. 'వంశధార-నాగావళి, గోదావరి-కృష్ణా-పెన్నా నదులతోపాటు పోలవరం నుంచి గోదావరి జలాలను బనకచర్లకు అనుసంధానించాలని కేంద్రానికి ప్రతిపాదించాను. రాజమండ్రి దాటిన తర్వాత గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయి. ప్రస్తుతం వృథాగా పోతున్న 200 టీఎంసీల నీటిని వ్యవసాయం, తాగునీటి అవసరాలకు మళ్లించవచ్చు. దీనివల్ల అనేక ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయి. ఈ నదుల అనుసంధానంలో వేరే రాష్ట్రాల పాత్ర, ప్రమేయం ఏదీ లేదు' అని తేల్చిచెప్పారు.

**జాతీయ రహదారులకు సహకారం..**

189 కి.మీ. విస్తీర్ణంలో ఉన్న అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని కోరినట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ తన ఆలోచనేనన్నారు. అదిప్పుడు ఎంతగా ఉపయోగపడుతుందో అందరికీ తెలుసన్నారు. 'హైదరాబాద్ ఓఆర్ఆర్ తరహాలోనే అమరావతికీ ఎనిమిది వరుసల ఓఆర్ఆర్ అవసరమని కేంద్ర మంత్రిని కోరా. జాతీయ రహదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పా. తమ వైపు నుంచి కూడా వేగంగా చర్యలుంటాయని గడ్కరీ హామీ ఇచ్చారు. విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డుపైనా చర్చించాం. శ్రీశైలం వద్ద ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడానికి ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణం సహా వివిధ పరిష్కార మార్గాలను ప్రతిపాదించాను. అమరావతి నుంచి వినుకొండ రోడ్డుతోపాటు కోస్టల్ హైవేపై చర్చించా. వైజాగ్ నుంచి మూలపేటకు తీరప్రాంత రహదారి ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం పోర్టుకు నేరుగా రహదారి నిర్మించే అంశాన్ని పరిశీలించాలి. ఇది ఏపీతోపాటు తెలంగాణకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. అన్నింటికీ డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నాం. ఆ తర్వాత టెండర్లు పిలుస్తాం. కొన్నిటికి టన్నెళ్ల నిర్మాణం, అటవీ అనుమతులు వంటివి అవసరం ఉన్నాయి. వాటిపై కేంద్ర మంత్రితో చర్చించా' అని వివరించారు. ఆయన వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రులు శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సీఎం రమేశ్, దగ్గుమళ్ల ప్రసాదరావు ఉన్నారు. నిర్మలా సీతారామన్‌ను కలిసిన వారిలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా ఉన్నారు.

# 5 ఎమ్మెల్సీ ఎన్నికలకు భారీగా ఆశావహులు

**విజయవాడ :** ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి మొదలైంది. గ్రాడ్యుయేట్లు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడం, ఎమ్మెల్యేల కోటా భర్తీకి నోటిఫికేషన్ వెలువడటంతో అభ్యర్థుల ఎంపిక కసరత్తు మొదలైంది. జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని అంగీకారం కుదిరింది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక నేపథ్యంలో సోమవారం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సోమవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో నాగబాబు అభ్యర్థిత్వం ఖరారైనట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు సహా పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు, అభ్యర్థుల ఎంపికపై ఇద్దరూ కొద్ది సేపు చర్చించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఎన్ని కలు జరగనున్న ఐదు స్థానాల్లో ఒక దానిని నాగబాబుకు ఇవ్వాలని నిర్ణయించారు. రాజ్యసభ ఎన్నికల సమయంలోనే నాగబాబు పేరు చర్చకు వచ్చింది. అంతకు ముందు టీటీడీ ఛైర్మన్ రేసులో కూడా వినిపించింది. రాజ్యసభ ఎన్నికల సమయంలో నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ప్రకటించారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కూర్చుని ఉండగా.. పవన్ కల్యాణ్ ఆయన వద్దకు వెళ్లారు. అసెంబ్లీలో కొద్ది నిమిషాలు మాట్లాడుకున్న తర్వాత ఇద్దరూ కలిసి సీఎం ఛాంబర్‌కు వెళ్లారు. బడ్జెట్లో వివిధ శాఖలకు కేటాయింపుల పై పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలు ముఖ్యమంత్రితో చెప్పినట్టు తెలుస్తోంది. మే నెల నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ పథకాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రహదా రుల పనులు చాలా వరకు చేశామని.. తాగునీటి సరఫరాపై ఎక్కువ దృష్టి




పెట్టామని చంద్రబాబుకు పవన్ వివరించారు. ఉపాధి హామీ ద్వారా రాష్ట్రానికి ఎక్కువ నిధులు రాబట్టుకుని పెద్దఎత్తున పనులు చేయాల్సిన అవసరంపై చర్చించారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రికి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రస్తుతం మండలిలో జనసేన తరపున పిడుగు హరిప్రసాద్ ఎమ్మెల్సీగా ఉన్నారు. అదే సామాజిక వర్గానికి చెందిన నాగబాబును ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేశారు. మంత్రి వర్గంలో ప్రస్తుతం పవన్‌తో పాటు కందుల దుర్గేష్ ఉన్నారు. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ఇప్పటికే ప్రకటించడంతో మూడో మంత్రి పదవి కూడా జనసేనలో అదే సామాజిక వర్గానికి దక్కనుంది. టీడీపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఆశిస్తున్న వారి జాబితా భారీగా ఉంది. ఎన్నికల పొత్తులో భాగంగా సీట్లు దక్కని వారంతా ఎమ్మెల్సీ అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. వీరిలో మాజీ మంత్రులు కూడా ఉన్నారు. చంద్రబాబును, లోకేష్‌ను ప్రసన్నం చేసుకోడానికి ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, అశోక్ బాబు వంటి నేతలుఎమ్మెల్సీ స్థానం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఆశిస్తున్న పలువురు నేతలు అసెంబ్లీలో చక్కర్లు కొడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లను ప్రసన్నం చేసుకోవాలని తహతహలాడుతున్నారు. ఖాళీ అవుతున్న ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ సోమవారం మొదలైంది. యనమల రామకృష్ణుడు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, దువ్వారపు రామారావు, జంగా కృష్ణమూర్తిల పదవీకాలం ఈ నెల 28తో ముగుస్తోంది. శాసనసభలో కూటమి పార్టీలకే అన్ని స్థానాలను దక్కించుకునే అవకాశం ఉంది. ఒక స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో మిగిలిన నాలుగు స్థానాలపై పోటీ తీవ్రంగా ఉంది. బీజేపీ కూడా ఒక స్థానాన్ని కోరే అవకాశం ఉంది. మాజీ మంత్రులు కేఎస్ జవహర్, పీతల సుజాత, కేఈ ప్రభాకర్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, విశాఖకు చెందిన మహ్మద్ నజీర్ అసెంబ్లీలో దర్శనం ఇచ్చారు. దువ్వారపు రామారావుకు మళ్లీ అవకాశం కల్పించాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరాలని విశాఖ జిల్లాకు చెందిన ఎమ్మె ల్యేలు రాత్రి సమావేశమై నిర్ణయించారు. శాసనసభ ఎన్నికల్లో పొత్తులతో పోటీ చేసే అవకాశం కోల్పోయిన వారంతా ఎమ్మెల్సీ కోసం పోటీపడుతున్నారు.

## జగన్‌ను క్షమించి వదిలేస్తున్నా..

-మొదటిపేజీ తరువాయి

దురుద్దేశాలు ఆపాదించడం సభా నియమాల ఉల్లంఘన కిందికి వస్తాయి. దేవుడు తిరస్కరించిన వరాన్ని పూజారి నుంచి ఆశించడం తప్పు అని అయ్యన్న వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటే సరైన సంఖ్యా బలం ఉండాలని చట్టం చెబుతోంది. 175 మంది సభ్యులున్న శాసనసభలో కనీసం 18 మంది సభ్యుల బలం ఉంటే తప్ప ప్రతిపక్ష హెూదా రాదు. అంటే కనీసం 10 శాతం సభ్యులు ఉంటేనే ప్రతిపక్ష హెూదా వస్తుందనే నిబంధనను గతంలో జగనే సభలో ప్రస్తావించారు. ఇవన్నీ తెలిసీ జగన్ చేసిన ప్రేలాపనలను సభాపతి హెూదాలో క్షమించి వదిలేస్తున్నా. అభియోగాలు, ప్రేలాపనలు, బెదిరింపులతో జగన్ నాకు గత ఏడాది జూన్ 24న లేఖ రాశారు. ప్రతిపక్ష హెూదా కావాలంటూ హైకోర్టును కూడా ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష హెూదా ఇచ్చేలా సభను ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరారు. జగన్ పిటిషన్ ఇప్పటికీ విచారణకు తీసుకోవాలా.. వద్దా అనే దశలోనే ఉంది. అయినా ప్రతిపక్ష హెూదాపై ఆయన అసత్యాలు ప్రచారం చేస్తూనే ఉన్నారు. తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు రూలింగ్ ఇవ్వాలని నిర్ణయించా. సభకు దూరంగా ఉంటున్న ఎమ్మెల్యేలు.. ప్రజలు తమను ఎందుకు గెలిపించారో ఆలోచించాలి. సభకు రాకుంటే
తమ నియోజకవర్గ ప్రజల సమస్యలు ఎవరు లేవనెత్తుతారు? ఇవన్నీ గ్రహించి సభకు రావాలని వైకాపా సభ్యులను కోరుతున్నా అని స్పీకర్ పేర్కొన్నారు.

## ప్రైవేట్ పనుల్లో బెజవాడ పోలీసులు




**విజయవాడ :** సోషల్ మీడియా, యూ ట్యూబర్లతో దోస్తీ చేస్తున్న బెజవాడ పోలీసులు ప్రజల వ్యక్తిగత గోప్యతతో చెలగాటాలు ఆడుతున్నారు. గత కొన్ని నెలలుగా సాగుతున్న ఈ వ్యవహారంలో కొందరు పోలీసులే వీడియోలు రికార్డు చేసి ప్రైవేట్ వ్యక్తులకు షేర్ చేయడం చర్చనీయాంశంగా మారింది. విజయవాడలో ట్రాఫిక్ చలాన్లు, నిబంధనల ఉల్లంఘన, హెల్మెట్ లేకుండా వాహనాలను నడిపే వారిని పోలీసులు ప్రశ్నించే వీడియోలు ఇటీవల కాలంలో వైరల్ అవుతున్నాయి. మహిళలు, వృద్ధులు, ఉద్యోగుల వాహనాలను తనిఖీ చేసే సమయంలో నిబంధనల్ని ఉల్లంఘిస్తే వారికి జరిమానా విధిస్తున్నారు. జరిమానాలతో పాటు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారి వీడియోలను పోలీసులే సోషల్ మీడియాలో షేర్ చేయిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనల్ని కఠినంగా అమలు చేసే విషయంలో ఎవరికి అభ్యంతరం లేకున్నా, చలానాలను విధించే సమయంలో పోలీసులు బాడీ కెమెరాలతో రికార్డు చేస్తున్న వీడియోలు, మొబైల్ ఫోన్లలో రికార్డు చేసే వీడియోలను యూ ట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లతో షేర్ చేస్తున్నారు. ఈ తరహా వీడియోలు వైరల్ అవుతున్నాయి. తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని సైతం మీడియా ముందు ప్రవేశ పెట్టే సమయంలో ముసుగులు వేసి చూపించే పోలీసులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారి విషయంలో వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాపిక్ కూడళ్ల వద్ద సాధారణంగా విఐపి మూమెంట్ ఉంటే తప్ప పోలీసులు కనిపించరు. రద్దీ సమయాల్లో జనం ఎవరి బాధలు వారు పడాల్సిందే. ట్రాఫిక్ నియంత్రణ సంగతి ఎలా ఉన్నా నిత్యం ఉదయం, సాయంత్రం చలాన్లు రాయడం మాత్రం విధిగా చేపడుతున్నారు. ట్రాఫిక్ జరిమానాలు మార్చి 1 నుంచి గణనీయంగా పెరిగాయి. ఈ క్రమంలో ప్రతి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో పోటాపోటీగా చలాన్లు విధిస్తున్నారు. మద్యం సేవించి పట్టుబడే వారిని న్యాయస్థానంలో హాజరు పరిస్తే రూ.10వేల జరిమానాతో పాటు జైలు శిక్షలు కూడా విధిస్తున్నారు. ట్రాఫిక్ చలాన్ల వసూలు చేసే క్రమంలో పోలీస్ అధికారులు ఉద్దేశ పూర్వకంగా వాటిని సొంత పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారు. కానిస్టేబుళ్లతో వీడియోలు తీయించుకుని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు షేర్ చేస్తున్నారు. ఆ వీడియోల్లో హెల్మెట్ పెట్టుకోని యువతీ యువకుల్ని పోలీసులు మందలించడం, హెచ్చరించడం వంటివి కూడా ఉంటున్నాయి. జరిమానాలు చెల్లించక పోతే వాహనాలను సీజ్ చేస్తున్నారు. పోలీసులు రికార్డు చేసే వీడియోలను న్యాయస్థానాల్లో సాక్ష్యాలుగా మాత్రమే పరిగణించాల్సి ఉండగా పబ్లిసిటీ కోసం సోషల్ మీడియా వేదికలపై షేర్ చేయడం, వారి ముఖాలను అందరూ గుర్తించేలా షేర్ చేస్తున్నారు. పోలీసుల అధికారిక హ్యాండిల్స్‌లో కూడా మహిళలు, మైనర్ల ఫోటోలను ముఖాలను గుర్తించేలా షేర్ చేస్తున్నారు. పోలీసుల తనిఖీల సందర్భంగా యువతులు, విద్యార్థినులు, మహిళల్ని ప్రశ్నిస్తున్న ఫోటోలను బహిరంగ వేదికలపై షేర్ చేస్తున్నారు. విజయవాడ సీపీగా కాంతి రాణా తాతా, డీసీపీ విశాల్ గున్నీలు ఉన్న సమయంలో సొంత పబ్లిసిటీ కోసం కొన్ని యూ ట్యూబ్ ఛానళ్లను ప్రోత్సహించారు. పర్సనల్ వీడియోలతో పబ్లిసిటీ చేయించడం, యువతలో గుర్తింపు తెచ్చుకోవడం కోసం వీటిని కొందరు అధికారులు ఉపయోగించే వారు. ఈ తరహా వీడియోలకు మిలియన్లలో వ్యూలు, వేలల్లో లైక్‌లు వస్తున్నాయి తద్వారా అయా ఛానళ్లకు భారీగా ఆదాయం కూడా లభిస్తోంది. ఏపీ పోలీస్ శాఖ వీడియోలను బయటి వారికి షేర్ చేయడం వాటితో ప్రైవేట్ వ్యక్తులకు ఆదాయం పొందడంపై అధికారులు కిమ్మనడం లేదు. పోలీస్ అధికారులు విధుల్లో ఉన్న సమయాల్లో క్లోజప్ షాట్స్, డ్రోన్ షాట్స్ తో సినిమాటిక్ ఎఫెక్ట్‌లతో పబ్లిసిటీ చేయించుకునే వారు. ఆ తర్వాత అధికారులు మారినా మిగిలిన వారు కూడా వాటిని అనుసరించడం మొదలు పెట్టారు. సీఐ స్థాయి అధికారుల నుంచి డీసీపీల వరకు ఇదే బాట పట్టారు. ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగమని తెలిసినా తీవ్ర నేరాలకు పాల్పడినట్టు సోషల్ మీడియాలో దోషులుగా చిత్రీకరిస్తున్నారు. ట్రాఫిక్ చలాన్ల విధించే సమయంలో రికార్డు చేస్తున్న వీడియోలను సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలపై షేర్ చేయడంపై విజయవాడ ట్రాఫిక్ డీసీపీ వివరణ కోరినా స్పందించలేదు.

## గందరగోళంగా మారిన టౌన్ ప్లానింగ్

**నెల్లూరు :** ఏపీ మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ చెప్పేది ఒకటి ఆ శాఖలో జరిగేది మరొకటి? ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చేలా పలు నిర్ణయాలను .నారాయణ ప్రకటించారు. వంద గజాల్లోపు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు మొదలుకుని అపార్ట్‌మెంట్ల నిర్మాణం వరకు భవన నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలకు చెక్ పెట్టేందుకు పలు నిర్ణయాలను ప్రకటించారు. అయితే మంత్రి నారాయణ చెప్పిన వాటిలో ఇప్పటి వరకు ఒక్క నిర్ణయం కూడా అమలు కాలేదు. తాజాగా గత వారం హైకోర్టు ఆదేశాలతో? పురపాలక శాఖ భవన నిర్మాణ నిబంధనలు మరింత కఠినతరం చేసింది. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ విషయంలో ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనల్ని ఉల్లంఘిస్తే మరింత కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ చెప్పిన దానికి ఆ శాఖలో క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలకు పొంతన కుదరడం లేదు. దీనిపై భవన నిర్మాణ రంగంలో ఉన్న వారి నుంచి బహిరంగంగానే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా భవన నిర్మాణదారుల కోసం అందుబాటులోకి వచ్చిన కొత్త సాఫ్ట్ వేర్ తీసుకొచ్చినట్టు మంత్రి నారాయణ ప్రకటించారు. 18 మీటర్ల ఎత్తు లోపు నిర్మించే భవనాలకు స్వీయ ధ్రువీకరణ పత్రం సరిపోతుందని టౌన్ ప్లానింగ్ అధికారులతో సంబంధం లేకుండా సరైన పత్రాలు సమర్పిస్తే ఆటోమెటిక్ గా అనుమతులు మంజూరవుతాయని ప్రకటించారు. ఈ విధానం 2019 నాటికి విజయవాడలో అమల్లో ఉంది. అయితే ఆటోమెటిక్ అనుమతుల జారీ విధానాన్ని పూణేకు సంబంధించిన కంపెనీకి అప్పట్లో అప్పగించారు. ప్రభుత్వం భవన నిర్మాణదారులకు ఎవరి జోక్యం లేకుండా ఈ అనుమతులు జారీ చేసే ఉద్దేశంతో సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెడితే అందులో కూడా టౌన్ ప్లానింగ్ వేలు పెట్టింది. కార్పొరేషన్ల పరిధిలో అధికారుల్ని ప్రసన్నం చేసుకుంటేనే ఆన్‌లైన్‌లో అనుమతి జారీ అయ్యేలా మార్పులు చేశారు. దీంతో గత ఐదేళ్లలో భవన నిర్మాణదారులు నరకం అనుభవించారు. అన్ని రకాల ఫీజులు చెల్లించినా కొర్రీలు వేసి ముప్పు తిప్పలు పెట్టేవారు.

మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/1906
జాతీయ తెలుగు దినపత్రిక

## వినుత కోటాని కలిసిన
# వికృతమాల టిడ్కో ఇళ్ళ వాసులు




**స్వర్ణసాగరం ఏర్పేడు**

తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్‌కి చెందిన టిడ్కో ఇళ్లు ఏర్పేడు మండలం, వికృతమాల పంచాయతీలో కేటాయించడం జరిగింది. వారికి ఎలాంటి సదుపాయాలు గత ప్రభుత్వంలో కల్పించలేదని, చాలా వరకు ఇళ్లు కేటాయించలేదని, దాదాపు 1800 ఇళ్లు కట్టినా కూడా కనీస వసతులు లేవని టిడ్కో ఇళ్ళ వాసులు ఈరోజు రేణిగుంటలోని పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటాని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అక్కడ 7 బోర్లు ఉంటే కనీసం 2 కూడా పని చెయ్యడం లేదని, బస్ సౌకర్యం లేక స్కూల్ పిల్లలు 5కి. మీ నడిచి వెళ్తున్నారని, వారి ప్రాంతంలో రేషన్ ఇవ్వడం లేదని, కొంత మందికి పెన్షన్‌లు ఇవ్వడం లేదని, డ్రైనేజ్ కాలువలు లేవని తెలిపారు. ఈ సమస్యలను తప్పక టిడ్కో చైర్మన్ వేముల పాటి అజయ్ కుమార్‌కి, తిరుపతి ఎమ్మెల్యేకి, తిరుపతి మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. త్వరలో తిరుపతి ఎమ్మెల్యేతో కలిసి టిడ్కో ఇళ్లను పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునికుమార్, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో జాతీయ భద్రతా
# వారోత్సవాల ముగింపు వేడుక



**శ్రీసిటీ, స్వర్ణసాగరం మార్చి 05**

పారిశ్రామిక కార్మికుల భద్రత ఆవశ్యకతను గుర్తిస్తూ, శ్రీసిటీలో 54వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకను జరుపుకున్నారు. ఇందులో శ్రీసిటీ ఉద్యోగులు, పరిశ్రమల సిబ్బందితో పాటు సమీప పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ట్రేడ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ భద్రతా జెండాను ఎగురవేసి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఉద్యోగులు, కార్మికులు, సామాన్య ప్రజలకు భద్రత, ఆరోగ్యం, పర్యావరణంపై అవగాహన కల్పించడమే జాతీయ భద్రతా వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. తగు జాగ్రత్తలతో అన్ని స్థాయిలలో భద్రతను ఖచ్చితంగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సుస్థిర అభివృద్ధి సాధనలో భద్రతకు మొదటి స్థానం దక్కుతుందన్న ఆయన, కార్మికులు తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించడంతో పాటు నిర్దేశిత భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని సూచించారు. ఈ ఏడాది జాతీయ భద్రతా మండలి నినాదం 'వికసిత్ భారత్‌కు భద్రత, సంక్షేమం అత్యంత కీలకం' అని తన సందేశంలో పేర్కొన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ లక్ష్యానికి అనుగుణంగా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి భాగస్వాములందరూ సహకరించాలని కోరారు. శ్రీసిటీ సెక్యూరిటీ విజిలెన్స్ సీనియర్ మేనేజర్ వై.రమేష్ విద్యార్థులనుద్దేశించి రోడ్డు భద్రత గురించి ప్రసంగించారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు శ్రీసిటీ అధికారులు సతీష్ కామత్, వై.రమేష్, మహమ్మద్ అలీ బహుమతులు అందచేశారు. వారం రోజుల కార్యక్రమాలను శ్రీసిటీ సేఫ్టీ మేనేజర్ కె.నరేంద్రబాబు పర్యవేక్షించారు.

# అభివృద్ధి అజెండా...
## టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య...



**పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 5.**

ఆర్థిక సామాజిక రంగాలలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య వెల్లడించారు. బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం సమపాళ్లల్లో ముందుకు నడిపిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న టిడిపి పాలనకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. దేశ చరిత్రలోనే విజన్ ఉన్న ముఖ్యమంత్రిగా గొప్ప పేరు తెచ్చుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం అందరూ బలపరిచేలా మరో 20 ఏళ్లు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగేలా అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలన్నారు. ఆయన వెంట స్వర్ణముఖి సిస్టం ఆయకట్టు చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, నాయకులు మురళి నాయుడు ఉన్నారు.

# కోడూరు వృద్ధాశ్రమంలో వైద్య పరీక్షలు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 5**



తోటపల్లి గూడూరు మండలం కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వృద్ధాశ్రమంలో బుధవారం వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బిపిరక్త పరీక్షలు జరిపి వేసవికాలంలో ఓఆర్ఎస్ ద్రావణం తాగమని వైద్యులు సూచించారు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కే నరేంద్ర సూపర్వైజర్ సిహెచ్ సతీష్ కుమార్ పి ఇందిరమ్మ ఆరోగ్య సలహాదారు ఎస్ డి అహమ్మద్ ఆరోగ్య సహాయకులు ఎం జయరామరాజు రాజ్యలక్ష్మి దీపిక ఫార్మసిస్ట్ వై వెంకటకృష్ణ ల్యాబ్ టెక్నీషియన్ సహజమా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైక్‌లో చెలరేగిన మంటలు



**స్వర్ణసాగరం, సూళ్లూరుపేట, మార్చ్ 5 :**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట బాపూజీ వీధిలోని గిఫ్ట్ దుకాణం వద్ద పార్క్ చేసి ఉంచిన ఓ బైక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బుధవారం సాయంత్రం తడ మండలం బీములవారి పాలెం నుండి ఇద్దరు స్నేహితులు కలిసి బైక్‌పై గిఫ్ట్ కొనేందుకు వచ్చారు. ప్రతాప్ మరియు తన స్నేహితుడు ఇద్దరు గిఫ్ట్ కొనేందుకు బైక్ను దుకాణం ఎదుట పార్క్ చేసి లోనికి వెళ్లారు. ఈ క్రమంలో పాస్ చేసి ఉంచిన బైక్‌లో నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికంగా ఉన్న కొందరు ధైర్యం చేసి బైక్లో చెల్లరేగుతున్న మంటలను అదుపు చేసేందుకు విశ్వప్రయత్నం చేసి చెలరేగిన మంటలను ఆర్పేశారు. పెను ప్రమాదం సంభవించకుండా ధైర్యం చేసి అదుపు చేసే ప్రయత్నం చేసిన ఆ యువకులను స్థానికులు అభినందించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలపై
# ఇంటర్వ్యూ పత్రాలను తనిఖీ చేసిన డిఆర్డిఏ పిడి శ్రీ దేవి

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 5**



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కార్యాలయం నందు గత ఫిబ్రవరి నెలలో జరిగిన బీసీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూ పత్రాలను తనిఖీ చేసిన డిఆర్డిఏ పిడి శ్రీదేవి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మండల కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో శ్రీధర్, బ్యాంకు మేనేజర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. దీనిపై మండల కార్యాలయంలో డిఆర్‌డిఏ పిడి శ్రీదేవి బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఆకస్మిక తనిఖీ చేశారు. బిసిలోన్లకు అప్లై చేసిన వారి వివరాలను కంప్యూటర్లో పరిశీలించి వాటిపై బ్యాంకు మేనేజర్‌లకు త్వరగా నాలుగు రోజులలోపు వివరణ ఇవ్వాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి తెలిపారు. బీసీ కార్పొరేషన్ రుణాలు పై అర్హత కలిగిన వారికి తొందరగా రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు డిఆర్డిఏ పిడి వివరించారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఎంపీడీవో శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ విజయ్ తదితరులు ఉన్నారు.

# కోటి గోటి తలంబ్రాల దీక్ష



**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 05**

శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణంలో తలంబ్రాల ఘట్టం ఎంతో పవిత్రతో కూడుకున్నదని డోర్నకల్ ఆధ్యాత్మిక సమితి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మారబోయిన అన్నారు. అలాంటి తలంబ్రాల బియ్యాన్ని వలిచే అదృష్టం డోర్నకల్ వాసులకు దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నో జన్మ జన్మల పుణ్యం చేసుకుంటే కానీ ఆ రామ కార్యం మన దరికి చేరదని శ్రీనివాస్ వివరించారు. డోర్నకల్ ఆధ్యాత్మిక సమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు వేణు గోపాల్ లడ్డా కోశాధికారి నేతికొప్పుల సురేష్ డోర్నకల్ మహేశ్వరి సమాజ్ కార్యాలయం, శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన కోటి గోటి తలంబ్రాల దీక్ష ను ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మారబోయిన ప్రారంభించారు. అనంతరం శ్రీరామ భక్తులకు తలంబ్రాల వడ్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు. తలంబ్రాల బియ్యం సిద్ధం చేశాక. డోర్నకల్ లో శోభాయాత్రను నిర్వహించనున్నట్లు వారు వివరించారు. కార్యక్రమంలో డోర్నకల్ ఆధ్యాత్మిక సమితి సభ్యులు, శ్రీరామ భక్తులు నేతికొప్పుల సుధా రాణి, పోటు జనార్దన్, పండరీనాథ్ లడ్డా, సత్యవతి, మనోజ్ లడ్డా, రమాకాంత్ లడ్డా, లక్ష్మి, బిజ్జు భట్టడ్, శిరీష, లకన్ వ్యాస్, సౌజన్య, సంజు లడ్డా, విజయ లక్ష్మి, శ్యామ్ లడ్డా, కావ్య శ్రీను, గోపాల్ లడ్డా, వాసు నాయుడు, వీరాచారి, రాము డీటీపీ మహేష్, యశోదర్ జైన్, రాజేష్, ద్వారకా లడ్డా, నాగేష్ మధు, మనీష్ కుమార్ అర్జున్ , రాజు, సంజీవ్ పాట్నీ, సాయి, ఉపేందర్, మహేష్, శ్రీవాస్తవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

# సీఎం సార్ ఇచ్చిన మాట నిలబెట్టుకోండి
## సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులు



**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 05**

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ బుధవారం డోర్నకల్ పట్టణ కేంద్రంలోనీ గాంధీ కూడలిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం నిర్వహించరు. డోర్నకల్ పోస్ట్ ఆఫీస్ నుంచి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం పట్టణ అధ్యక్షుడు మామిడి నాగరాజు, మండల అధ్యక్షుడు పరిశీయ నాయక్, మాట్లాడాతూ ఎన్నికలలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేలు ఫించన్, అలాగే హెల్త్ కార్డులు, బస్సు పాసులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి తమ హక్కులను సాధించుకుంటామని హెచ్చరించారు. స్టేట్ సెక్రెటరీ కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు మేకల రామారావు, డివిజన్ కన్వీనర్ బోడ రమేష్, ఏండి అజ్గర్, గౌస్ పాషా,అవుదుర్తి మల్లికార్జున్, గుంటి కోమారెల్లి,ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

# దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన దేవారెడ్డి..



**పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 5**

దేవాదాయశాఖా మంత్రి అనం రామనారాయణరెడ్డిని బుధవారం బంగారంపేట సర్పంచ్ దేవా రెడ్డి నాగేంద్రరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. వెలగపూడి సచివాలయం నందు అయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకముగా కలసి పలు విషయాలపై విన్నవించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా మండలంలోని ఆధాయం లేని అనేక దేవాలయాలకు అర్చకులుకు వేతనం ఇప్పించేలా విన్నవించినట్లు తెలిపారు. సర్పంచ్ నాగేందర్ రెడ్డి విన్నపాన్ని సానుకూలంగా స్పందించి పరిశీలించుతామని పేర్కొన్నట్లు తెలియజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు దువ్వూరు రాకేష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ఉన్నారు.

## శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం
# చంద్రబాబు పాలనకు ప్రజామోదం
## తూపిలి రాధాకృష్ణా రెడ్డి



**కోట స్వర్ణసాగరం మార్చి 5**

గత ఫిబ్రవరి 27వ తేదీన రాష్ట్రంలోని రెండు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీల కూటమి అభ్యర్థుల ఘనవిజయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యవ నేత నారా లోకేష్ బాబు, భారతీయ జనతా పార్టీల సమర్ధ పాలనకు ప్రజామోదం లభించినట్లయి నదని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి అభిప్రాయపడ్డారు. కోటలో బుధవారం పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్రుల నియోజక వర్గ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు మొత్తం చెల్లుబాటు అయిన ఓట్లలో 67 శాతానికి పైగా ఓట్లను పొంది ఘన విజయం సాధించారన్నారు. గత గత ఏడాది మేలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ కూటమి 57 శాతం ఓట్లతో 164 స్థానాలు సాధించి అఖండ విజయం సాధించగా ఇపుడు మొత్తం 175 శాసనసభ స్థానాల్లో 67 శాసనసభ స్థానాల పరిధిలో విస్తరించి ఉన్న ఉభయ గోదావరి జిల్లాల,కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాలలో మూడింట రెండు వంతులకు పైగా ఓట్లను సాధించి కూటమి అభ్యర్థులు గత శాసనసభ ఎన్నికల కంటే పది శాతానికి పైగా అధికంగా ప్రజామోదాన్ని పొందారన్నారు. ఈ విజయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గత తొమ్మిది నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు లభించిన మద్దతని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో 108 నియోజక వర్గాల లో విస్తరించి ఉన్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయ లసీమ పట్టభద్రుల నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో మొదలైన తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి జైత్రయాత్ర రోజు రోజుకు అన్ని వర్గాల ప్రజల సమర్ధనతో దిగ్విజయంగా సాగుతోందన్నారు. గత ఐదేళ్ల వైకాపా అరాచక, అభివృద్ధి నిరోధక, అప్రజాస్వామిక,రాజ్యాంగ విరుద్ధ, ఆటవిక పాలనతో విరక్తి చెందిన రాష్ట్ర ప్రజలు వైకాపాని కేవలం 11 స్థానాలకు పరిమితం చేసినా బుద్ధి మారలేదని, పట్టభద్రుల నియోజకవర్గాలలో వైకాపా తరపున అభ్యర్థులను పోటీ కూడా పెట్టలేని వైకాపా తనసాక్షి ఛానల్ ద్వారా కూటమి అభ్యర్థుల విజయాన్ని తక్కువ చేసి చూపుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నదని, అన్ని విషయాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లోనైనా కూడా వైకాపాను భూస్థాపితం తప్పదని రాధాకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర శాసనమండలిలో పట్టభద్రులకు కేటాయించిన ఐదు శాసనమండలి నియోజకవర్గాల్లో తెలుగుదేశం కూటమి అభ్యర్థులే విజయం సాధించడంతో రాష్ట్రంలోని విద్యావంతులు, యువకులు, నిరుద్యోగులు, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి, సమర్ధ పాలనకు సంఘీభావం తెలిపినట్లు అయిందన్నారు.

## వేలముల ద్వారా కాణిపాకం గ్రామ పంచాయతీకి
# రూ.14,25000 రూపాయల ఆదాయం



**స్వర్ణసాగరం, కాణిపాకం మార్చ్ 5**

కాణిపాకం గ్రామ పంచాయతీ నందు బుధవారం జరిగిన పలు వేలములలో రూ.14,25000 ఆదాయం సమకూరినట్లు కాణిపాకం ఇన్చార్జి పంచాయతీ సెక్రటరీ కుసుమ కుమారి తెలిపారు. అగరంపల్లి గ్రామానికి చెందిన రాధ అను వారు వారపు సంతకుగానూ రూ.7,64,000 దినసరి సంతకు రూ. 6,11,000కు దక్కించుకున్నారు. అగరంపల్లి చెరువును రూ. 20,000 కి సి. జయ చంద్ర రెడ్డి, కాణిపాకం చెరువును 30000 రూపాయలకు మురళీ అను వారు దక్కించుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, వార్డు సభ్యులు, వేలం పాట దారులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ
# రాష్ట్ర కార్యదర్శిగా సత్యనారాయణ రెడ్డి

**పెళ్లకూరు స్వర్ణసాగరం మార్చ్ 5**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామి రెడ్డి సత్యనారాయణరెడ్డిని నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సత్యనారాయణ రెడ్డిని రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి నియమించినట్లు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు నన్నెం ప్రిస్కిల్లా, పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బు వెంకటరత్నం, నేతలు మద్దాల సోమశేఖర్ రెడ్డి, పెళ్లూరు అనిల్ కుమార్ రెడ్డి, కట్టా బాలసుబ్రమణ్యం, ఎల్లు మోహన్, పగడాల హరిబాబు రెడ్డి, కుదిరి చక్రపాణి, అట్లా కృష్ణయ్య, కరణం రఘు నాయుడు, సాగి జితేంద్ర, గురవయ్య తదితరులు సత్యనారాయణ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

మా కలం - ప్రజల బలం RNI No: APTEL/2020/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# గుర్తుతెలియని యువతి మృతదేహం లభ్యం

**అనుమానాస్పద స్థితిలో మహిళ మృతదేహం**
**ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు**

**స్వర్ణసాగరం, సూళ్లూరుపేట/తడ మార్చ్ 5 :**
తిరుపతి జిల్లా తడ మండలం మాంబటు సెజ్ రోడ్డుకి సమీపంలో వున్న చెరువు వద్ద దుర్గంధం వెదజల్లుతుండడంతో స్థానికులు అనుమానాస్పద స్థితిలో మృతిచెందివున ఓ మహిళ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన మహిళ మృతదేహం కుళ్లిపోయి వుండటాన్ని గుర్తించి మూడురోజులకు పైగానే ఉండొచ్చని పోలీసుల సందేహిస్తున్నారు. వివరాల మృతిచెందిన మహిళ గుర్తుపట్టలేని స్థితిలో పూర్తిగా కుళ్ళిపోయి ఉండడంతో మహిళ చేతి మీద ప్రేమ గుర్తుతో ఇర్ఫాన్ అనిత అనే పచ్చబొట్టును ముద్రించి వుండటాన్ని గుర్తించారు అంతేకాక చెరువుగట్టు వద్ద మృతి చెందిన మహిళకు సంబంధించిన ఓ ప్లాస్టిక్ కవర్ను గుర్తించారు, కవర్‌పై అదాసపూర్ అనే పేరును ముద్రించి వుందని కవర్లో బట్టలు షూ, సాక్స్‌లు తన వెంట తెచ్చుకుని ఉండొచ్చునని పలు సందేహాలు వ్యక్తం చేసి ఆ దిశగా విచారణ చేపట్టిన తడ పోలీసులు. దీని ఆధారంగా మృతిచెందిన మహిళ ఒరిస్సా రాష్ట్రానికి చెందివుంటుందని ఉద్యోగ రీత్యా పరిశ్రమల్లో పనిచేస్తుండొచ్చునని సందేహిస్తు విచారణ చేపడుతున్న పోలీసులు. సూళ్లూరు పేట తడ సెజ్ పరిశ్రమ వాడల పరిధిలోని పేయింగ్ గెస్ట్ వసతి గృహాల్లో నివసిస్తువు డొచ్చుని అనుమానిస్తూ పోలీసుల ఆదిసగా ప్రాథమిక విచారణ చేపట్టారు ఆచూకీ లభించ కపోవడంతో అనుమానాస్పద స్థితిగా కేసు నమోదు చేసి మహిళా మృతి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి విచారణ చేపట్టనున్నట్లు నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు పేర్కొన్నారు. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి శ్రీ సిటీ మరియు మాంబట్టు సెజ్ పరిశ్రమలలో మరియు వసతి గృహాలలో మృతి చెందిన మహిళ ఆచూకీపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈమెది ఆత్మ



హత్య లేక హత్య అనే పలుకోణాల్లో తడ ఎస్సై కొండప్ప నాయుడు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మహిళ ఆచూకీ పై దర్యాప్తు చేపడుతున్నరు. ఘటన జాతీయ రహదారి సమీపంలో చోటుచేసుకోవడం ఆత్మహత్య లేక హత్య అనే పలుకోణాల్లో దర్యాప్తు చేపడుతున్న తడ పోలీసులు.

## పిడూరు గ్రామంలో
# రీ సర్వే పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



**మనుబోలు స్వర్ణసాగరం మార్చి 5**
మండలంలోని పిడూరు గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ భూముల రీ సర్వే ప్రక్రి యను పరిశీలించారు. స్థానిక అధికారులు రైతులతో మాట్లాడి రి సర్వే వివరాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు కలెక్టర్ తో పాటు స్థానిక రెవిన్యూ అధికారులు ఉన్నారు

## ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మనుబోలు స్వర్ణసాగరం మార్చి 5**
మండల రైతు సేవా కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు పరిస్థితులను సమీక్షించారు కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తున్న ధాన్యం రైతాంగానికి చెల్లింపులు ఇతర నిబంధనలను అధికారులకు వివరించారు రైతాంగానికి అధికారులు అందుబాటులో ఉండి వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు కొనుగోలు కేంద్రాల ప్రాధాన్యతను తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక రెవిన్యూ అధికారులు ఉన్నారు

## 7న మల్లికార్జునపురంలో
# ఎస్టీలకు ప్రత్యేక ఆధార్ క్యాంప్

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 5**
మండలంలోని మల్లికార్జునపురం అంగన్వాడి భవనం వద్ద ఎస్టీలకుశుక్రవారం ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కే వెంకటేశ్వరరావు తెలిపారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ఎస్టీ కుటుంబాల సర్వే నిర్వహించి పైలెట్ ప్రాజెక్టు ద్వారా ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆధార్ క్యాంపులో మాచర్ల వారి పాలెం సచివాలయ పరిధిలోని మల్లికార్జునపురం మాచర్ల వారి పాలెం ఎస్టీ కుటుంబాలు ఈ క్యాంపు హాజరై ఆధార్ కార్డు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పీహెచ్సీల్లో ఫిర్యాదులపై విచారణ









**వాకాడు స్వర్ణసాగరం మార్చ్ 5**
మండల పరిధిలోని బాలిరెడ్డిపాలెం, నిడిగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై డిఎంహెచ్ఓకు వచ్చిన ఫిర్యాదుల మేరకు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం. మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం బుధవారం ఆయా పీహెచ్ సీల్లో విచారణ చేపట్టింది. ముందుగా ఇటీవల బాలిరెడ్డిపాలెం గ్రామంలో పాముకాటుతో మృతి చెందిన పంట్రంగం చరణ్ మృతిపై అందిన ఫిర్యాదు మేరకు ఈ బృందం బండ్లదిబ్బ దళితవాడలో విచారణ చేపట్టారు. మృతుడు చరణ్ తండ్రితో చర్చించారు. అయితే పాము కాటుకు గురైన రోజు మృతుడు చరణ్‌ను బాలిరెడ్డిపాలెం ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లలేదని, తన కుమారుడు మృతి పట్ల మేము ఎవరికీ ఎటువంటి ఫిర్యాదు చేయలేదని మృతుడు చరణ్ తండ్రి మస్తానయ్య విచారణ అధికారులకు తెలిపారని వారు తెలిపారు. అదేవిధంగా గతంలో నిడిగుర్తి డాక్టర్‌గా పనిచేసిన రామకృష్ణ పై అక్కడి మహిళా సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇదే టీం విచారణ చేపట్టారు. డాక్టర్ ప్రవర్తన పట్ల అక్కడ ఉద్యోగుల నుంచి అభిప్రాయాలను సేకరించడం జరిగిందని ఆ నివేదికను ఉన్నతాధికారులకు పంపనట్లు విచారణ బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సూపర్వైజర్లు నరేష్ బాబు, ఇద్దైతుల్లా కూడా ఉన్నారు

# అతనో షాడో ఏపిఎం

## అధికారి పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారి

**స్వర్ణసాగరం -తొట్టంబేడు**







శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలో వెలుగు కార్యాలయంలో రాజకీయ జోక్యం ఎక్కువయింది. డ్వాక్రా సంఘాల మహిళలకు పసుపు రంగు ఉంటేనే లోన్లు కూడా వస్తాయి. ఆ శాఖ అధికారులు...అధికార పార్టీ నాయకులకు వస్తాస్తు పలుకుతూ వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తుతూ నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తూ, వ్యవహరిస్తున్నారు... ఆ శాఖలో పని చేస్తున్న ఓ సిసి అధికార పార్టీ నాయకులకు అండగా కొంమ్ము కాస్తున్నాడు. అతను ఓ అగ్రవర్ణ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయితే ఆ వర్గానికి చెందినవారు ఏమి చెబితే అదే చేస్తున్నాడు. కులం అధికారిని అడ్డుపెట్టుకొని. అతను సీసీగా కాదు ఓ ఏపిఎంలా వ్యవహరిస్తూ.. మండలాన్ని శాసిస్తు న్నాడు. కులానికి ప్రాధాన్యత ఇస్తూ.. మండలంలో చిచ్చు పెడుతున్నాడు... ఇదండోయ్ తొట్టంబేడు మండలంలో ఓవర్గానికి చెందిన ఓసిసి అధికార పెత్తనం....

**వివరాల్లోకెళితే.,.....**

తొట్టంబేడు మండలంలోని పూడి గ్రామంలో గంగోత్రి మహిళా స్వయం సహాయక సంఘం ఈ సంఘంలో జి.చెంగమ్మ గత 25 సంవత్సరాలుగా ఆ గ్రూపులో సంఘ సభ్యురాలుగా ఉంది. అయితే ఆమెకు 60 సంవత్సరాలు నిన్నడంతో ఆమెకి బ్యాంకర్లు లోన్లు ఇవ్వడానికి నిరాకరించారు. ఆమె స్థానంలో ఆమె మనవరాలైన నాగరత్నమ్మకు అవకాశం ఇవ్వమని ఆ వృద్ధురాలు అడిగింది. గ్రూపు సభ్యులు కూడా నాగరత్నమ్మకు లోను మంజూరు చేసేందుకు అమోదిస్తూ తీర్మాణించారు. అయితే ఆమెకు అవకాశం ఇవ్వకుండా.. ఆ గ్రూపుకు సంబంధించిన లీడర్ పార్టీలకు అనుకూలంగా గ్రూపు సభ్యులను చేర్చుకోవాలని, వైసిపి అని వారి మీద ముద్ర వేసి నాగరత్నమ్మకు డ్వాక్రా రుణం ఇవ్వకుండా, వైసిపి కార్యకర్తనే నెపంతోనే ప్రస్తుతం వాళ్లకి లోన్లు కూడా ఆపారు. ఆమెకు ఇవ్వకపోయినా ఆమె అవ్వ అయినా చంగమ్మకు కూడా లోన్ ఇవ్వకుండా ఆ సిసి 11 మందిలో... పదిమందికే లోన్లు ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పార్టీలకు కొమ్ము కోస్తూ.. డోక్రా మహిళల విషయంలో కూడా... పార్టీలను చూడడం... ఇదే మొదటిసారి అని.. పూడి గ్రామస్తులు.. విస్తుపోతున్నారు.. ఏది ఏమైనా ఇలాంటి అధికారుల వల్ల... కుల వ్యవస్థలతో పాటు... పార్టీలకు... నష్టం వాటిల్లి అవకాశం ఎంతైనా ఉందని.. ఇలాంటి అధికారులను... వెన్నుంట పెట్టుకుంటే రానున్న రోజుల్లో పార్టీలకు నష్టం వాటిలే అవకాశం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే గారు. ఉన్నత అధికారులు. గుర్తించి ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**నా సంతకముతో అవసరం లేదు - ఏపిఎం ఇందిరా**

ఎన్ని సమస్యలు వచ్చినా ఆ గ్రూపుకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకొని వాళ్లకు లోన్ మంజూరు చేసింది మా సీసీ నే. వాళ్లకి అధికారం ఉందని ఏపిఎం ఇందిరాలో వివరణ తెలిపారు

# గంధం గురునాథంకు నివాళి



**కురిచేడు, స్వర్ణసాగరం, మార్చి 05:**



కురిచేడు మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి గంధం గురునాథం ఇటీ వల గుండెపోటుతో మరణించారు. బుధవారం జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో అద్దంకి మాజీ శాసన సభ్యులు చెంచు గరటయ్య, దర్శి మాజీ శాసనసభ్యులు నారశెట్టి పాపారావు, కురిచేడు మండల అధ్యక్షుడు పిడతల నేమిలయ్య, మాజీ అధ్యక్షులు కాట్రాజ్ నాగరాజు , మాజీ ఎంపీపీ గడ్డం బాలయ్య, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మొగల్ మస్తాన్వలి, మాజీ నీటి సంఘం అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, డిసి చైర్మన్ ఉన్నగిరి కోటేశ్వరరావు, మాజీ డిసి చైర్మన్ నక్క ఎర్రబెల్లి కొండయ్య, పావులూరి కోటి లింగయ్య, మాజీ సర్పంచ్ దాసరి ఏడుకొండలు, కమతం నాగిరెడ్డి, వివిధ హెూదాలో ఉన్న టిడిపి, జనసేన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని గంధం గురునాధం ఆత్మకు శాంతి చేకూరాలని ఘన నివాళ్లు అర్పించారు.

# ఏడు క్వింటాళ్ల నల్ల బెల్లం పట్టివేత

**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 05**
సిరోలు మండలం చిలుకొయ్యాలపాడు గ్రామంలో ప్రభుత్వ నిషేధిత ఏడు క్వింటాల నల్ల బెల్లం పట్టుకున్న డోర్నకల్ పోలీసులు. నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం చిల్కోయలపాడు గ్రామంలోని మేకల వెంకన్న ఇంటి వద్ద ప్రభుత్వం నిషేధించిన నల్ల బెల్లం అక్రమ రవాణా జరుగుతుందని అక్కడికి వెళ్ళగా అక్కడ 1) మేకల వెంకన్న, 2) కోళ్ల మహేష్‌ఏ బిక్షపతి, 3) బొజ్జ వీరేందర్, అనే వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోతుండగా వారిని పట్టుకుని వారి వద్ద నుంచి 14 బస్తాల నల్ల బెల్లం (7 క్వింటాలు) 20 కేజీల పట్టిక, ఐదు లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని, బెజ్జంకి అజయ్, అను వ్యక్తి పరారీలో ఉన్నట్లు డోర్నకల్ సీఐ బి రాజేష్, ఒక ప్రకటనలో తెలిపారు

# కమనీయంగా శ్రీ సీతారాముల కల్యాణం

**కోట స్వర్ణసాగరం మార్చి 5**



శ్రీసీతారామ థార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కోట మండల కేంద్రంలోని శ్యామసుందపురం శ్రీషిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీ సీతారామ కళ్యాణ మహెూత్సవం కన్నులు విందుగా నిర్వహించారు. ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతులు వారి కుమారుడు మధు కిరణ్ రెడ్డి, కుమార్తె లావణ్యల ఆర్థిక సౌజన్యంతో కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ విదేశాలలో ఉన్నప్పటికీ హైందవ ధర్మం,సనాతన సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేసుకున్న శ్రీ సీతారామథార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మాసం మాసం శ్రీవారి కళ్యాణం కార్యక్రమంలో భాగంగా కళ్యాణ మహెూత్సవాన్ని జరిపించామన్నారు. కళ్యాణాన్ని దీవి అనంతాచార్యులు,అరసి నరేష్ శర్మ, కోన సాయిబాబు స్వాములు శ్రీ వైఖానస ఆగమోక్తంగా కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, కంకణధారణ, కన్యాదానం, మాంగళ్యపూజ, యజ్ఞోపవీతధారణ, వస్త్ర సమర్పణం, తలంబ్రాలు, మాలమార్పిడి కార్యక్రమాలను జరిపించారు. పూజా కర్తలుగా గంధం శ్రీనివాసులు, నిర్మల, రాయపు సుబ్రహ్మణ్యం, అన్నపూర్ణ, మన్నూరు సుబ్రహ్మణ్యంరెడ్డి, కోటేశ్వరి, ఇప్పలపల్లికృష్ణయ్య, గంగమ్మ దంపతులు వ్యవహరించారు. సునీల్ బృందంచే ఆలపించిన భక్తి గీతాలు, లేబూరు సాయి బృందం నాదస్వర కచేరి భక్తులను విశేషంగా ఆలరించింది. కార్యక్రమంలో అల్లం రమణయ్య, శరవణ, బాలాజీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ పెట్రోలియం పైప్ లైన్ క్లియరెన్స్‌కు వీలుగా
# అధికారులు రైతులతో సమావేశం

### సహకరించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర సూచన

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 5**



కృష్ణపట్నం నుంచి హైదరాబాదుకు భారత్ పెట్రోలియం ద్వారా పైప్ లైన్ నిర్మాణం క్లియరెన్స్‌పై బుధవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర ఆధ్వర్యంలో అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల పైప్‌లైన్ కారణంగా కోతకు వచ్చిన పంట నష్టమవుతుందని బాధిత రైతులు సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఆయన స్వయంగా పరిశీలించి కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి తత్కాలికంగా పైప్ లైన్ ప్రక్రియను నిలిపివేయడం జరిగింది. మారిన పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పైపులైన్ ప్రక్రియ అవసరం కావడంతో బిపిసిఎల్ ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో ఆయన సలహాతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ కంపెనీ ద్వారా రైతాంగానికి నష్టపరిహారం చెల్లించేందుకు అంగీకారం కుదిరిందని రైతులు అర్థం చేసుకొని పైప్‌లైన్ నిర్మాణాలకు ఆటంకం లేకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు మొత్తం మీద పైప్ లైన్ పని సజావుగా జరిగేందుకు వీలైంది ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షులు ఎస్ సురేష్ రెడ్డి స్థానిక టిడిపి నేతలు అధికారులు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# "దుర్గాప్రసాద్‌కు 'డాక్టరేట్'



### హర్షం వ్యక్తం చేసిన అభిమానులు విద్యార్థులు

**నెల్లూరు స్వర్ణసాగరం మార్చి 5**
శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నార్త్‌రాజుపాలెం, ట్రెనింగ్ అండ్ ప్లేస్ మెంట్ విభాగంలో వెర్బల్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా విధులు నిర్వహిస్తున్న డి.దుర్గాప్రసాద్‌రావ్ డాక్టరేట్ లభించింది."జేమ్స్ బోల్డ్ విన్ నవెల్స్: ఎ స్టడి ఇన్ థిమాటిక్ కన్సర్న్స్ "అంశంపై ప్రొఫెసర్. రవి నాయుడు మార్గదర్శకత్వంలో ఈయన డాక్టరేట్ పొందినట్లు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎం. దామ్లానాయక్ తెలిపారు డాక్టరేట్ లభించడం పట్ల సానుభూతిపరులు అభిమానులు విద్యార్థులు హర్షం వ్యక్తపరిచినారు. దుర్గాప్రసాదుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈదూరు గ్రామంలో
# పొలం పిలుస్తుందిలో రైతులకు సూచనలు



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 5**
మండలంలోని ఈదూరుగ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయబడుతుందని రైతులకు తెలిపారు పుట్టికి రూ 19550 సాధారణ రకానికి మరియు 19720 గ్రేడ్ ఏ రకానికి ప్రభుత్వ మద్దతు ధర ఇస్తుందని తెలిపారు. తేమశాతం17 ఉండాలని సూచించారు కనుక రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవలసిన అవసరం లేదని తెలిపారు. వ్యవసాయాధికారి శిరీష రాణి మాట్లాడుతూ రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకులను రైతు సేవ కేంద్రాలలో సంప్రదించి తేమ శాతం నిర్ధారించుకుని షెడ్యూలింగ్ వేయించుకోవాలని తెలిపారు. గోనెసంచులను రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తుందని రవాణా ఖర్చులు హమాలీలు ప్రభుత్వ లెక్కల ప్రకారం పైకము నేరుగా రైతుకు రావలసిన దాన్యం సొమ్ముతో కలిపి రైతు ఖాతాలో పడుతుందని తెలిపారు. ఈ పంట నమోదు చేయించుకున్న ఈ కేవైసీ చేయించుకున్న రైతులందరూ ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మడానికి అర్హులని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకోవ లసిన అవసరం లేదని తెలిపారు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు స్వాతి వినీల్ పాల్గొన్నారు.

మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# పంట రుణములను రెన్యువల్ చేసుకోండి
## సీఈవో నారాయణస్వామి



**ధర్మవరం స్వర్ణసాగరం, మార్చి 5:** ధర్మవరం మండలం గొట్లూరు పిఎసిఎస్ సింగిల్ విండో సొసైటీ నందు స్వల్పకాలిక పంట రుణములు దీర్ఘకాలిక రుణములు తీసుకున్న రైతులు అందరూ కూడా ఈనెల 20వ తేదీ లోపల పంట రుణములను రెన్యువల్ చేసుకోవాలని సీఈఓ నారాయణ స్వామి, సంఘము పిక్ లీలావతిమ్మ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సకాలంలో చెల్లించిన రైతులకు ప్రభుత్వం వారు ఇచ్చు రాయితీలను పొందవచ్చునని తెలిపారు. చెల్లించని వారికి ఎటువంటి రాయితీలు వర్తించవు అని తెలిపారు. రుణములకు వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. ప్రతి రైతు రెన్యువల్ చేయుటకు 1-బి మీ సేవలో తీసుకొని, ఆధార్ కార్డ్ జిరాక్స్ రెండు పట్టాదార్ పాసుబుక్కు జిరాక్స్ రెండు పాన్ కార్డు జిరాక్సులు రేషన్ కార్డు జిరాక్సు ఓటర్ కార్డ్ జిరాక్సు కలర్ ఫోటోలు నాలుగు తీసుకొని సంగం సీఈఓ ను సంప్రదించాలని తెలిపారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు




**ధర్మవరం స్వర్ణసాగరం, మార్చి 5:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అద్వైర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరం నందు స్కిల్ హబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ జె.వి సురేష్ బాబు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి. హరికృష్ణ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందులో ఈనెల 10వ తేదీ నుండి ఇంజనీరింగ్ టెక్నికల్ సపోర్ట్ కోర్సును ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు ఇంటర్ పాస్, డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఆసక్తి కల్గిన యువతీ యువకులు నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. తదుపరి వివరాలకు 9182288 465 నంబర్లకు లేదా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యందు నేరుగా సంప్రదించాలని తెలిపారు. శిక్షణ అనంతరం వీరికి ఉద్యోగం అవకాశం కల్పించడం జరుగుతుందని తెలియచేసారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలిపారు.

# ఘనంగా శ్రీనివాస్ మూర్తి జన్మదిన వేడుకలు



**గుడిబండ స్వర్ణసాగరం మార్చి 05**
ఘనంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ గుడిబండ మండల జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి జన్మదిన వేడుకలను లాయర్ శివకుమార్ ఇంటి దగ్గర నిర్వహించిన గుడిబండ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వారు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే మరి టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజుకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దలు గుండమల తిప్పేస్వామికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ తెలుగుదేశం పార్టీ అధినాయకత్వానికి విధేయులుగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మండల కన్వీనర్ మద్దనకుంటప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దనకుంటప్ప, క్లస్టర్ ఇంచార్జ్ భీమ్ రాజు, లాయర్ శివకుమార్, మాజీ ఎంపిటిసి భోజరాజు,ఈనాడు విలేకర్ షబ్బీర్, వార్త విలేకర్ తిమ్మరాజు, డీలర్ జనార్ధన్, గుడిబండ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీ రామప్ప, అశోక్, ఈరన్న, సిద్ధ గంగప్ప గౌస్ పీర్ షాబు, రుద్రమణి,కొంకల్లు రామాంజనేయులు, నిరంజన్ ఫీల్డ్ అసిస్టెంట్లు చిగతుర్పి మంజునాథ్, దేవరహట్టి ఉమేష్, మారుతి, శ్రీకాంత్, రమేష్, చిత్రలింగ, వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం విజయవంతం చేయండి




**ధర్మవరం స్వర్ణసాగరం, మార్చి 5:**
మహిళా దినోత్సవ ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయంలో సహచర మంత్రులు గుమ్మిడి సంధ్యా రాణి, వంగలపుడి అనిత, ఎస్ సవితతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 8వ తేదీన ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. మహిళా దినోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు క్రమశిక్షణతో పకడ్బందీగా మహిళా దినోత్సవం నిర్వహించాలని స్పష్టం చేశారు. స్త్రీ, శిశు, గిరిజన, బీసీ, చేనేత, హెూం శాఖ తదితర శాఖలకు చెందిన డైరెక్టర్లు, ఇతర అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మందికి పైగా మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ అందజేసి, కుట్టుమిషన్లు అందజేయాలని నిర్వహించామన్నరు.

# జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలి
## ఏపీ డి లక్ష్మీనారాయణ



**రోళ్ల స్వర్ణసాగరం మార్చి 05**
2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పనులపై ప్రాణాళికలు సిద్ధం చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి ఏపీ డి లక్ష్మీనారాయణ సూచించారు. బుధవారం రొల్ల మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీవో ఓబులప్ప ఆధ్వర్యంలో ఎంపీడీవో రామారావు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించి ప్రభుత్వం ద్వారా మంజూరైన గోకులం షెడ్ల నిర్మాణాలను పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

# గుండె జబ్బుల అవగాహన ఉంటే మన ఆత్మీయులను కాపాడుకునే అవకాశం ఉంది

**ధర్మవరం స్వర్ణసాగరం, మార్చి 05:**
గుండె జబ్బుల అవగాహన ఉంటే మన ఆత్మీయులను కాపాడుకునే అవకాశం ఉందని స్పందన ఆస్పిటల్ అధినేత డాక్టర్. బషీర్ తెలిపారు. ఈ సందర్భంగా గుండెపోటు- నివారణ చర్యలపై పలు విషయాలను వారు తెలియజేశారు. ప్రజల్లో గుండె ఆరోగ్యం పట్ల అవగాహన గుండె జబ్బుల నివారణ పట్ల చైతన్యం కల్పించాల్సిన అవసరం అందరిమీద ఉందని తెలిపారు. మానవ శరీరంలో గుండె అతి ముఖ్యమైన భాగం అని, అన్ని వయసుల్లో మరణాలకు గుండె పనితీరు ప్రధాన కారణం అవుతోందని తెలిపారు. దాదాపు సంవత్సరములో 18.6 మిలియన్ల మరణాలకు గుండె జబ్బులే కారణమని స్పష్టం కావడం జరిగిందని తెలిపారు. గుండెకు ఐదు రకాల జబ్బులు ఉన్నాయని, శరీర అవయవాలకు గుండె నుండి రక్త ప్రసరణ జరిగే నాళాలకు కూడా జబ్బులు ఉన్నాయని తెలిపారు. గుండెపోటు లో గుండెకు రక్తం సరఫరా తగ్గినప్పుడు, పని చేసేటప్పుడు చాతిలో నొప్పి వచ్చినప్పుడు, విశ్రాంతి సమయంలో తగ్గిపోతుంది అని తెలిపారు. గుండె కండరాలకు రక్తం సరఫరా మూసుకుపోయి కండరాలు దెబ్బతిన్నప్పుడే గుండెపోటు రావడం, విపరీతమైన చాతినొప్పి, గందరగోళంగా అనిపించడం, చెమటలు పట్టడం, ఎడమచేతివైపు దవడలో నొప్పి, ఆయాసము, స్పృహ కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్కసారి గుండె కొట్టుకునే తీరులో కూడా మార్పులు రావడం జరుగుతాయని తెలిపారు. శరీరానికి వ్యాయామం తప్పనిసరి అని తెలిపారు. ఈ గుండె పోటులకు సమస్యను బట్టి ఒక్కో వయసులో ఆయా జబ్బులకు శాస్త్ర చికిత్స నిర్వహించడం, కృత్రిమ కవటాలను అమర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ఎంత త్వరగా గుండెపోటును గుర్తించగలిగితే తగిన వైద్యున్ని ఆ సందర్భంలోనే సంప్రదించిన ఎడల అంతా మంచి ఫలితాలు కూడా ఉండే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గుండె కండరాల జబ్బుల వల్ల గుండె-శరీర భాగాలకు గుండె రక్తాన్ని సరఫరా చేయలేక పోవడం వలన గుండె ఆగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. గుండెకు వచ్చే జబ్బులు కారణాలు ఏవైనా, లక్షణాలు దాదాపు ఒకేలా ఉంటాయని తెలిపారు. వైద్యులు సూచించిన మందులు తోపాటు వ్యాయామం, చికిత్సలను క్రమం తప్పకుండా పాటిస్తూ, నిర్ణీత సమయాలలో వైద్యులను తప్పక సంప్రదించడం ద్వారా ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చునని తెలిపారు. మన జీవన శైలిలో మార్పులు తప్పక ఉండాలని తెలిపారు. ధూమపానం, మద్యపానం వంటి ప్రమాదకరమైన అలవాట్లకు



దూరంగా ఉండాలని, ఊబకాయం రాకుండా జాగ్రత్తపడి, బిపి, షుగర్ లాంటి జబ్బులను కఠినంగా నియంత్రించుకోవడం ద్వారా గుండె జబ్బుల దుష్ఫలితాలను దూరం చేసుకునే అవకాశం కలదని తెలిపారు. ఈ గుండె పోటులు రాకుండా ఉండాలి అంటే ప్రేమించే కుటుంబ సభ్యుల కోసం, మీ మీద ఆధారపడిన వారి కోసం తప్పక ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు.

# విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘన

**మా పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవని పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పాఠశాలలపై చర్యలు తీసుకోండి**
**ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య**
**ఏఐఎస్ఓ రాష్ట్ర నాయకులు నిరంజన్**
**ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు జగదీష్**
**మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది**

**ధర్మవరం స్వర్ణసాగరం, మార్చి 05:**
ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య నిరంజన్ జగదీష్‌లు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో విద్యా సంవత్సరం పూర్తికాకముందునే ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఏమాత్రం విద్యాశాఖపై లెక్క చేయకుండా ధర్మవరం పట్టణం ప్రాంతాల్లో మా పాఠశాలలో పాఠశాల సంబంధించి అడ్మిషన్లు ప్రారంభమైనవి అంటూ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం జరుపుతున్నారు. అదేవిధంగా కరపత్రాలు ద్వారా విచ్చలుడిగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు వారిపై చర్యలు తీసుకోవాలి ఎలా విద్యా సంవత్సరం పూర్తి కాకముం దే కరపత్రాల ద్వారా ఫ్లెక్సీల ద్వారా వీళ్ళు ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేసుకునేందుకు మీరు ప్రయత్నం చేస్తున్నా రు అసలే కరువు జిల్లా అయినటువంటి ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద మధ్య తరగతి కుటుంబాల తల్లిదండ్రులే ఉన్నారు వీరి యొక్క రంగురంగుల పాంప్లెట్ కరపత్రాలతో పేద విద్యార్థుల తల్లిదం డ్రుల మభ్యపెట్టి పాఠశాలలో అడ్మిషన్ చేయించుకుని వేలాది రూపాయలు ఫీజులు పిండు కునే విధంగా వీరు వ్యవహరి స్తారు అదేవిధంగా ముందస్తు అడ్మిషన్ నిర్వ హించి ప్రభుత్వ విద్యకు తూట్లు పడే విధంగా వీరు వ్యవహరి




స్తున్నారు కాబట్టి తక్షణమే పట్టణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన టువంటి ఫ్లెక్సీలను తొలగించి అక్రమ అడ్మిషన్లు పాల్పడుతున్నటు వంటి ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలుగా కోరుచున్నాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఓ జిల్లా కార్యదర్శి నవీన్ ఎఐఎస్బి నాయకులు భరత్ కిషోర్ మురళి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన
## మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప



**గుడిబండ స్వర్ణసాగరం మార్చి 05**
గునే మోరుబాగల్ గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేవరాజు కూతురి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మడకశిర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప. ఈ సందర్భంగా మా ఆహ్వానాన్ని మన్నించి వివాహ కార్యక్రమానికి హాజరైన ఈరలక్కప్పకు కుటుంబం సభ్యులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జీబి శివకుమార్, స్థానిక నాయకులు వార్డు మెంబెర్ పి రంగనాథ్, ప్రదీప్, రంగస్వామి, రంగనాథ్, యంజారప్ప, చిక్కరంగప్ప, భోజరాజు తదితర వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఆర్ ద్వారా ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చు

**కనిగిరి స్వర్ణసాగరం, మార్చ్ 05**





కనిగిరి పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం సాయంత్రం కనిగిరి బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు ఎస్.కె నాయబ్ రసూల్, ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు ఆధ్వర్యంలో సీపీఆర్ పై పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ హాజరయ్యారు. కృష్ణ చైతన్య కార్డియాక్ సెంటర్ వైద్య నిపుణులు కృష్ణచైతన్య పోలీసులకు సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. సీపీఆర్ విధానంతో గుండెపోటు, గుండెకు సంబంధించిన వివిధ రకాల సమస్యలతో ప్రాణాపాయ సమయంలో ప్రధమ చికిత్స చేసి ఏ విధంగా మనిషిని ప్రాణాన్ని రక్షించాలో తెలియజేశారు. ఏదైనా ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి స్పృహ కోల్పోయిన పడిపోయిన హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే అటువంటి వ్యక్తికి పునర్జీవం ఏ విధంగా చేయాలనే దానిపై డాక్టర్ కృష్ణ చైతన్య వివరించారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు బీసీ సంక్షేమ సంఘం నాయకులను, వైద్యులు డాక్టర్ కృష్ణ చైతన్యను డి.ఎస్.పి అభినందించారు. ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు డి.ఎస్.పిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్, హనుమంతుని పాడు ఎస్సై కె.మాధవరావు, పిసిపల్లి ఎస్సై జి.కోటయ్య, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, బిసి సంక్షేమ సంఘం కోశాధికారి పట్నం నర్సింహులు, ప్రధానోపాధ్యాయులు బొప్పరాజు సుబ్బారావు, బీసీ నాయకులు బారా ఇమామ్, చింతలపూడి వాసుదేవ రావు, కొబ్బరి బొండాల సుబ్బారావు, తోకల తిరుపతిరావు చింతలపూడి కరుణసాగర్, ప్రసాద్, దోసపాటి నరసయ్య, టిడిపి పట్టణ బీసీ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, కనిగిరి డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.సిపిఆర్ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్, హనుమంతుని పాడు ఎస్సై కె.మాధవరావు, పిసిపల్లి ఎస్సై జి.కోటయ్య, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, బిసి సంక్షేమ సంఘం కోశాధికారి పట్నం నర్సింహులు, ప్రధానోపాధ్యాయులు బొప్ప రాజు సుబ్బారావు, బీసీ నాయకులు బారా ఇమామ్, చింతలపూడి వాసుదేవరావు, కొబ్బరి బొండాల సుబ్బారావు, తోకల తిరుపతిరావు చింతలపూడి కరుణసాగర్, ప్రసాద్, దోసపాటి నరసయ్య, టిడిపి పట్టణ బీసీ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, కనిగిరి డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాడుబడిన పాఠశాలకు పూర్వవైభవం



**కనిగిరి, స్వర్ణసాగరం, మార్చి 05:**
ప్రకాశం జిల్లా, కనిగిరి నియోజకవర్గ పరిధిలో గల కోడిగుడ్లపాడు ప్రాథమిక పాఠశాలకు 52 సంవత్సరముల తర్వాత పూర్వవైభవం నెలకొన్నది. కనిగిరి మండల విద్యాశాఖ అధికారి - 2 ఉడుముల నారాయణ రెడ్డి సహకారంతో పాఠశాలకు కావలసిన అన్ని వసతులను కల్పించి పాఠశాలకు పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చినారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలను నాటినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు, ఎంఈఓ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచి సిద్ధవటపు వెంకట్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ సుబ్బారెడ్డి, గ్రామ పెద్దలు బాబు, వెంకటయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్డంపూడి శ్రీనివాసులు, చిన్న ఇర్లపాడు ఉపాధ్యాయులు రంగా, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు ప్రసన్న, విద్యా కమిటీ చైర్మన్ ముద్దా స్వప్న, ఉపాధ్యాయులు దొడ్డ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి
## కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

**ఒంగోలు, స్వర్ణసాగరం, మార్చి 05:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8వ తేదీన మార్కాపురంకు విచ్చేయుచున్న నేపథ్యంలో, అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డితో కలిసి మార్కాపురంలోని ఎస్వికెపి కళాశాలలో జిల్లా అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లు పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవ రాష్ట్ర స్థాయి కార్యక్రమం మార్కాపురంలో జరుగుచున్నందున, సదరు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేయుచున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కేటాయించిన విధులను తూచాతప్పకుండా పాటిస్తూ అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి మరియు జనరల్ పబ్లిక్ పార్కింగ్ ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరుగుచున్నందున ఇతర జిల్లాల నుండి మహిళా అచీవర్స్, వివిధ శాఖల హెచ్‌ఓడి ఈ కార్యక్రమానికి వస్తున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి సందర్శించు స్టాల్స్ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తో కలసి రాయవరం వద్ద, ఎస్వికెపి కళాశాల, మార్కెట్ యార్డు, సౌజన్య కన్వెన్షన్ హాల్, తర్లుపాడు రోడ్డు సాయి బాలాజీ స్కూల్ వద్ద, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బోడ పాడు వద్ద తదితర ప్రదేశాల్లో పర్యటించి బహిరంగ సభ, హెలిప్యాడ్ కోసం అనువైన స్థలాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వర రావు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, జడ్పీ సీఈవో చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఐదు లక్షల స్మార్ట్ ఏసీల విక్రయ లక్ష్యం



ప్రముఖ ఎయిర్ కండీషనింగ్ ఉత్పత్తుల కంపెనీ బ్లూస్టార్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 5 లక్షల యూనిట్ల స్మార్ట్ ఏసీలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంతక్రితం ఏడాది 70,000 యూనిట్ల అమ్మకాలు చేసినట్లు బ్లూస్టార్ మేనేజింగ్ డైరెక్టర్ బి త్యాగరాజన్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన నూతన శ్రేణీ ఎసిలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తమ కంపెనీ 0.8 టీఆర్ నుంచి 4 టీఆర్ సామర్థ్యం కలిగిన 150 ఏసీలను కొత్తగా అందుబాటులోకి తెచ్చిందన్నారు. వీటి ధరలు రూ.28,990 నుంచి ప్రారంభం అవుతాయన్నారు. ఇందులో 40 మోడళ్లు స్మార్ట్‌వైపై ఎసిలని వెల్లడించారు.గది ఏసీల్లో తమకు 13.75 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు. వచ్చే ఏడాది దీన్ని 14.5 శాతానికి చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రూ.100 కోట్లతో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీ ప్లాంట్‌ను విస్తరించనున్నామన్నారు. 2025-26లో మొత్తంగా రూ.200 కోట్ల మూలధన వ్యయం చేయనున్నామన్నారు. ప్రస్తుతం తమ అన్ని ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యం 14 లక్షల యూనిట్లుగా ఉందని.. క్రమంగా దీన్ని 18 లక్షల యూనిట్లకు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. శ్రీసిటీ ఉత్పత్తి సామర్థ్యం 6.5 లక్షల యూనిట్లుగా ఉందని.. వచ్చే ఏడాదిలో 8.25 లక్షల యూనిట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బ్లూస్టార్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) గిరిష్ హింగోరని మాట్లాడుతూ.. స్మార్ట్ ఏసీల్లో వాయిస్ కమాండింగ్, ఎఐ ఫీచర్లు కలిగిన ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 15 లక్షల యూనిట్ల అమ్మకాలను అంచనా వేస్తున్నామన్నారు. 2023-24లో 10 లక్షల యూనిట్ల విక్రయాలు చేశామన్నారు. స్మార్ట్ ఏసీ విక్రయాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తోన్నామన్నారు.

## రుణాలకు మహిళల పరుగులు

### క్రెడిట్ స్కోర్ పర్యవేక్షణ కూడా ఎక్కువే..



మహిళలు రుణాల కోసం పురుషులతో పోటీ పడుతున్నారు. గత ఐదేళ్ల కాలం (2019-2024)లో రుణాలు తీసుకునే మహిళల సంఖ్య 22 శాతం పెరిగిందని, వారిలో అధిక శాతం మంది సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల వారేనని ట్రాన్స్ యూనియన్ సిబిల్, నీతి ఆయోగ్‌కు చెందిన మహిళా ఆంత్రప్రెన్యూర్‌షిప్ ప్లాట్‌ఫామ్(డబ్ల్యూఈపీ), మైక్రోసేవ్ కన్సల్టింగ్ (ఎంఎసీ) ఉమ్మడిగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. రుణగ్రహీతల నుంచి నిర్మాతలుగా పరివర్తన: భారత ఆర్థిక వృద్ధి కథనంలో మహిళల పాత్ర" పేరిట ఈ నివేదిక రూపొందించారు. వారు తీసుకుంటున్న రుణాల్లో అధిక మొత్తం వినియోగ డిమాండ్ పెరగడానికే పోతున్నదని, వ్యాపారాలకు పోతున్న సొమ్ము చాలా తక్కువగా ఉంటున్నదని ఆ నివేదికలో తెలిపారు. వ్యాపార అవసరాల కోసం రుణాలు తీసుకున్న వారి సంఖ్య కేవలం 3 శాతం ఉన్నట్టు పేర్కొన్నారు. వ్యక్తిగత రుణాలు, కన్స్యూమర్ డ్యూరబుల్ రుణాలు, ఇంటి రుణాలు వంటి వ్యక్తిగత రుణాల వాటా 42 శాతం ఉండగా బంగారం రుణాల సంఖ్య 38 శాతం ఉంది. మహిళలు రుణాలు తీసుకోవడమే కాకుండా క్రెడిట్ స్కోర్‌ను చురుగ్గా పర్యవేక్షించుకుంటున్నారని నీతి ఆయోగ్ తెలిపింది. గత ఏడాది డిసెంబర్ నాటికి 2.7 కోట్ల మంది మహిళలు క్రెడిట్ స్కోర్ పర్యవేక్షించుకోవడం వారిలో పెరుగుతున్న ఆర్థిక చైతన్యానికి చిహ్నమని తెలిపింది. 2024లో ఇలా స్వయం పర్యవేక్షణ చేసుకున్న మహిళల వాటా మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 49 శాతం ఉన్నట్టు ఆ నివేదిక తెలిపింది.

## తయారీ, ఎగుమతుల ప్రోత్సాహానికి

# రెండు కొత్త కార్యక్రమాలు



ప్రపంచం యావత్తు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ వైపు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో ప్రపంచ స్థాయిలో అందుబాటులోకి వస్తున్న అవకాశాలు అందిపుచ్చుకునేందుకు సంసిద్ధం కావాలని ప్రధాని నరేంద్ర మోదీ పారిశ్రామిక రంగానికి పిలుపు ఇచ్చారు. తయారీ, ఎగుమతి రంగాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రెండు కొత్త మిషన్లు (కార్యక్రమాలు) ప్రారంభించబోతున్నట్టు ఆయన చెప్పారు. పారిశ్రామిక రంగ ప్రతినిధులతో బడ్జెట్ అనంతర వెబినార్‌లో నియంత్రణలు, పెట్టుబడులు, వ్యాపార సరళీకరణ సంస్కరణలపై ప్రధాని మాట్లాడారు. మెరుగైన టెక్నాలజీ, ఉత్పత్తుల నాణ్యతపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రపంచ డిమాండుకు దీటుగా వారికి అవసరమైన కొత్త ఉత్పత్తులను గుర్తించాలని పరిశ్రమకు ఆయన సూచించారు. నూతన ప్రపంచ డిమాండును తీర్చగల సామర్థ్యం భారత పరిశ్రమకున్నదని ఆయన అన్నారు. ఎన్నో సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి నిలిచి భారత్ నేడు ప్రపంచ వృద్ధికి చోదకశక్తిగా మారిందని ఆయన పేర్కొన్నారు. నేడు ప్రతి దేశం భారత్‌తో ఆర్థిక భాగస్వామ్యం పటిష్ఠం చేసుకోవాలనుకుంటున్న కారణంగా ఆ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని పారిశ్రామిక రంగానికి సూచించారు. స్థిరమైన విధానాలు, సంస్కరణల పట్ల చిత్తశుద్ధి కారణంగా పరిశ్రమకు ప్రభుత్వంపై కొత్త విశ్వాసం ఏర్పడిందని చెప్పారు. ఎంఎసఎంఈలకు కొత్త రుణ విధానాలు: దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రలకు (ఎంఎసఎంఈ) తక్కువ వడ్డీపై సకాలంలో రుణాలందించేందుకు కొత్త విధానాలు అందుబాటులోకి రావలసిన అవసరం ఉన్నదని ప్రధాని నొక్కి చెప్పారు. తొలిసారిగా పారిశ్రామికవేత్తలవుతున్న మహిళలు, ఎస్‌సీ, ఎస్‌టీ ఆంత్రపెన్యూర్లకు రూ.2 కోట్ల వరకు రుణాలు అందించనున్నట్టు తెలిపారు. ఎంఎసఎంఈలకు రుణాలందించినంత మాత్రాన చాలదని, చక్కని మార్గదర్శకత్వం కూడా కావాలని పేర్కొంటూ వారికి అవసరం అయిన మెంటార్‌షిప్ కార్యక్రమాలు రూపొందించాల్సిందిగా పారిశ్రామిక రంగ ప్రతినిధులకు పిలుపు ఇచ్చారు. తాము జన్‌విశ్వాస్ 2.0 బిల్లును ప్రవేశపెట్టనున్నామంటూ ఆర్థికేతర నియంత్రణలపై సమీక్షకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు ప్రధాని చెప్పారు. నియంత్రణలేవైనా ఆధునికం, అనుసరణీయంగాను, విశ్వసనీయత పెంచేవిగాను ఉండాలని వ్యాఖ్యానించారు.

## వాణిజ్య యుద్ధంతో క్షీణించిన ప్రపంచ స్టాక్ మార్కెట్లు

ప్రపంచ ఆర్థికవ్యవస్థపై వాణిజ్య యుద్ధం ప్రభావాలతో ఆందోళనలు పెరగడంతో బంగారం, స్వల్పకాలిక బాండ్లు, మేజర్ కరెన్సీలు తరలిపోవడంతో అన్ని చోట్లా స్టాక్స్ తీవ్రంగా దెబ్బతిన్నాయి. చమురు క్షీణించింది. న్యూయార్క్ నుండి లండన్, టోక్యో వరకు ఈక్విటీలు పడిపోయాయి. స్టాక్ మార్కెట్ ఇండెక్స్ 500 (ఎస్ అ పి) ఎన్నికల ర్యాలీ తర్వాత 3.4 ట్రిలియన్లు తుడిచిపెట్టుకుపోయింది. దాదాపు ఒక శతాబ్దంలో ఎన్నడూ లేనంతగా చైనా, కెనడా, మెక్సికోలపై అమెరికా కొత్త సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ప్రతి చర్యగా ఆయా దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు విధిస్తున్నాయి. 2025లో ఫెడరల్ రిజర్వ్ మూడు క్వార్టర్ పాయింట్ల రేటు కోతలలో వ్యాపారులు పూర్తిగా ధర నిర్ణయించారు. ఎస్ అ పి 500లో 1.9 శాతం పడిపోయింది. నాస్-డాక్ 100- 1.7 శాతం నష్టపోయింది. డౌ.జోన్స్ ఇండిస్టియల్ యావరేజ్ 1.7 శాతం పడిపోయింది.




మాగ్నిఫిసెంట్ సెవెన్ మెగాక్యాప్స్ గేజ్ 2.8శాతం పడిపోయింది. రస్సెల్ 2000 – 2.4శాతం పడిపోయింది. పదేళ్ల ట్రెజరీలపై దిగుబడి నాలుగు బేసిస్ పాయింట్లు తగ్గి 4.11 శాతానికి చేరుకుంది. డాలర్ మార్క్‌లో పెద్దగా మార్పు రాలేదు. ప్రధాన కరెన్సీల్లో స్విస్ ఫ్రాంక్ , జపనీస్ యెన్‌లు పెరగగా, మెక్సికో పెసో నష్టాలకు దారి తీసింది. కెనడా లూనీ హెచ్చుతగ్గులకు గురైంది. అమెరికా కార్పొరేట్ క్రెడిట్ మార్కెట్‌లో నష్టాలను కొలిచే డెరివేటివ్స్ సూచికలు వేగం పుంజుకున్నాయి. ట్రంప్ తిరిగి అమెరికా అధ్యక్షులుగా ఎన్నిక కావడం వాల్‌స్ట్రీట్‌లో సంబరాలు జరుపుకునేందుకు కారణమైంది. ఎందుకంటే ట్రంప్ పరిపాలన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని పందెం వేసుకున్నారు.

# కివీస్ వచ్చేసింది భారత్‌తో ఫైనల్‌కు సై

# స్పోర్ట్స్

### చాంపియన్స్ ట్రోఫీ భారత్‌తో ఫైనల్‌కు సై
### రచిన్, కేన్ శతక హోరు
### సెమీసలో దక్షిణాఫ్రికా చిత్తు
### మిల్లర్ సెంచరీ వృథా

**లాహోర్:** పరుగుల వరద పారిన మ్యాచ్‌లో అదరగొట్టిన న్యూజిలాండ్ చాంపియన్స్ ట్రోఫీ (సీటీ) ఫైనల్‌కు దూసుకెళ్లగా.. దక్షిణాఫ్రికా మరోసారి నాకౌట్ మ్యాచ్‌లో ఒత్తిడికి చిత్తయింది. ఆదివారం జరిగే టైటిల్ ఫైట్‌లో భారత్‌తో అమీతుమీకి కివీస్ సిద్ధమైంది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' రచిన్ రవీంద్ర (101 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 108), కేన్ విలియమ్సన్ (94 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 102) సెంచరీల మోతతో.. బుధవారం జరిగిన రెండో సెమీసలో కివీస్ 50 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ టోర్నీ చరిత్రలోనే అత్యధికంగా 362/6 స్కోరు సాధించింది. ఎన్‌గిడి 3, రబాడ 2 వికెట్లు పడగొట్టారు. ఛేదనలో డేవిడ్ మిల్లర్ (67 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 100 నాటౌట్) శతకంతో పోరాడినా.. దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 9 వికెట్లకు 312 పరుగులు మాత్రమే చేయగలిగింది. శాంట్నర్ 3, హెన్రీ, ఫిలిప్స్ చెరో 2 వికెట్లు తీశారు. రచిన్, కేన్ విజృంభణ: టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొన్న కివీస్.. పవర్‌ప్లేలోనే ఓపెనర్ యంగ్ (21) వికెట్‌ను కోల్పోయింది. అయుతే, మరో ఓపెనర్ రచిన్, విలియమ్సన్ సఫారీ బౌలర్లను ఆటాడుకొన్నారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 164 రన్స్ జోడించడంతో.. కివీస్ కొండంత స్కోరు చేసింది. శతకం సాధించిన రచిన్‌ను అవుట్ చేసిన రబాడ.. జట్టుకు ఊరటనిచ్చాడు. డెత్ ఓవర్లలో డారెల్ మిచెల్ (49), గ్లెన్ ఫిలిప్స్ (49 నాటౌట్) బ్యాట్లను ఝుళిపించడంతో జట్టు స్కోరు 360 దాటింది.

దెబ్బకొట్టిన శాంట్నర్: భారీ ఛేదనను దక్షిణాఫ్రికా ఆశావహంగా ఆరంభించినా.. కెప్టెన్ శాంట్నర్ (3/43) కీలక సమయంలో మూడు వికెట్లతో దెబ్బకొట్టడంతో సఫారీల ఆట ఒక్కసారిగా గతితప్పింది. ఓపెనర్ రికెల్టన్ (17)ను హెన్రీ స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేర్చాడు. కానీ, బవుమా (56), డుస్సెన్ (69) రెండో వికెట్‌కు 105 పరుగుల భాగస్వామ్యంతో జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశారు. అయితే, అర్ధ శతకం సాధించిన బవుమాను శాంట్నర్ అవుట్ చేశాడు. అప్పటికి జట్టు స్కోరు 23 ఓవర్లలో 128/2. మిడిలార్డర్‌లో హిట్టర్లు ఉండడంతో మ్యాచ్ ఆసక్తిగా మారుతుందను కున్నా.. డుస్సెన్‌తోపాటు క్లాసెన్ (3)ను శాంట్నర్ పెవిలియన్ చేర్చడంతో సౌతాఫ్రికా 167/4తో కష్టాల్లో పడింది. ఈదశలో కివీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తూ.. బ్యాటర్లపై ఒత్తిడి పెంచారు. నిలకడగా ఆడుతున్న మార్‌క్రమ్ (31)ను రచిన్ రిటర్న్ క్యాచ్‌తో అవుట్ చేయడంతో.. మ్యాచ్ కివీసవైపు మొగ్గింది. మల్డర్ (8), జెన్సన్ (3), కేశవ్ మహరాజ్ (1) సింగిల్ డిజిట్‌కే వెనుదిరిగారు. చివరి బంతికి సెంచరీ చేసిన మిల్లర్.. ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించగలిగాడు.




**స్కోరుబోర్డు**

**న్యూజిలాండ్:** యంగ్ (సి) మార్‌క్రమ్ (బి) ఎన్‌గిడి 21, రచిన్ (సి) క్లాసెన్ (బి) రబాడ 108, విలియమ్సన్ (సి) ఎన్‌గిడి (బి) మల్డర్ 102, మిచెల్ (సి) రబాడ (బి) ఎన్‌గిడి 49, లాథమ్ (బి) రబాడ 4, ఫిలిప్స్ (నాటౌట్) 49, బ్రేస్‌బెల్ (సి) రికెల్టన్ (బి) ఎన్‌గిడి 16, శాంట్నర్ (నాటౌట్) 2బీ ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 50 ఓవర్లలో 362/6బీ

**దక్షిణాఫ్రికా:** రికెల్టన్ (సి) బ్రేస్‌వెల్ (బి) హెన్రీ 17, బవుమా (సి) విలియమ్సన్ (బి) శాంట్నర్ 56, డుస్సెన్ (బి) శాంట్నర్ 69, మార్‌క్రమ్ (సి అండ్ బి) రచిన్ 31, క్లాసెన్ (సి) హెన్రీ (బి) శాంట్నర్ 3, మిల్లర్ (నాటౌట్) 100, మల్డర్ (సి) రచిన్ (బి) బ్రేస్‌వెల్ 8, జెన్సన్ (ఎల్బీ) ఫిలిప్స్ 3, కేశవ్ (సి) లాథమ్ (బి) ఫిలిప్స్ 1, రబాడ (సి) ఫిలిప్స్ (బి) హెన్రీ 16, ఎన్‌గిడి (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 7బీ మొత్తం: 50 ఓవర్లలో 312/9బీ

## సెంచరీలతో కదం తొక్కిన రచిన్, విలియమ్సన్..




ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా బుధవారం జరుగుతున్న సెకండ్ సెమీఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ దూకుడుగా ఆడుతోంది. ఇద్దరు బ్యాటర్‌లు సెంచరీలతో కదం తొక్కారు. ఓపెనర్ రచిన్ రవీంద్ర 101 బంతుల్లో 108 పరుగులు రాబట్టగా.. సీనియర్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ 94 బంతుల్లోనే 102 పరుగులు చేశాడు. దాంతో 43 ఓవర్ల ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 4 వికెట్ల నష్టానికి 274 పరుగులతో పటిష్ట స్థితిలో ఉంది. సౌతాఫ్రికా బౌలర్‌లలో కాగిసో రబాడా 2 వికెట్లు, లుంగీ ఎంగిడి, వియాన్ ముల్డర్ చెరో వికెట్ పడగొట్టారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి న్యూజిలాండ్ బ్యాటర్‌లు దూకుడుగా ఆడారు. జట్టు స్కోర్ 48 పరుగుల వద్ద ఓపెనర్ విల్ యంగ్ (21) ఔటయ్యాడు. ఎంగిడి బౌలింగ్‌లో మార్కరమ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత మరో ఓపెనర్ రచిన్ రవీంద్రతో కేన్ మామ జతచేరాడు. ఇద్దరూ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. సెంచరీలతో కదం తొక్కారు. దాంతో 40 ఓవర్లకే జట్టు స్కోర్ 250 పరుగులు దాటింది. రచిన్ రవీంద్ర 34వ ఓవర్‌లో రబాడా బౌలింగ్లో క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత 40 ఓవర్‌లో విలియమ్సన్ కూడా ఔటయ్యాడు. ముల్డర్ బౌలింగ్‌లో లుంగి ఎంగిడికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ప్రస్తుతం డారెల్ మిచెల్ (21), గ్లెన్ ఫిలిప్స్ (3) పరుగులతో క్రీజులో ఉన్నారు. టామ్ లాథమ్ (4) తక్కువ స్కోర్‌కే ఔటై నిరాశపర్చాడు.

## వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన స్టీవ్ స్మిత్

దుబాయ్: ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ క్షణం నుంచి వన్డే క్రికెట్ నుంచి విరమణ తీసుకుంటున్నట్లు చెప్పాడు. తాజాగా జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీలో.. ఆస్ట్రేలియా జట్టు సారధిగా బాధ్యతలు నిర్వర్తించాడు. అయితే మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓటమి పాలైంది. దీంతో 35 ఏళ్ల స్మిత్.. వన్డేల నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పాడు. స్టీవ్ స్మిత్ తన కెరీర్‌లో 170 వన్డేలు ఆడాడు. వాటిల్లో 5800 రన్స్ చేశాడు. దీంట్లో 12 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ప్యాట్ కమ్మిన్స్ గైర్హాజరీలో చాంపియన్స్ ట్రోఫీ కోసం స్టీవ్ స్మిత్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. తన వన్డే జర్నీ అద్భుతంగా సాగిందని, ప్రతి క్షణాన్ని ప్రేమించినట్లు స్మిత్ తెలిపాడు. తన క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అద్భుత క్షణాలు ఉన్నాయని, మధుర స్మృతులు, జ్ఞాపకాలు ఉన్నాయని, రెండు ప్రపంచ కప్‌లు గెలవడం సంతోషంగా ఉందని, తనతో ఎంతో మంది జట్టు సభ్యుల్ని కెరీర్‌ను పంచుకున్నట్లు స్మిత్ తన ప్రకటనలో తెలిపాడు. 2027 వరల్డ్‌కప్ కోసం ఆస్ట్రేలియా జట్టు సమాయత్తం కావాల్సిన తరుణం ఆసన్నమైందని స్మిత్ పేర్కొన్నాడు. టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యత



ఇస్తున్నానని, వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో ఆడేందుకు ఆసక్తిగా ఉన్నానని, వెస్టిండీస్, ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లోనూ పాల్గొనున్నట్లు చెప్పాడు. ఆస్ట్రేలియా తరపున వన్డేల్లో అత్యధిక రన్స్ చేసిన క్రికెటర్లలో స్టీవ్ స్మిత్ 12వ బ్యాటర్‌గా నిలిచాడు. 2015 నుంచి 2025 వరకు ఆస్ట్రేలియాకు 64 మ్యాచుల్లో సారధిగా చేశాడు.



## శ్రీలీల వల్ల 'ధమాకా' ఆడడమేంటి?

మాస్ రాజా రవితేజ కెరీర్లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రం.. ధమాకా. మిక్స్ టాక్, యావరేజ్ రివ్యూస్‌తో మొదలైన ఈ చిత్రం.. ఎవ్వరూ ఊహించని విధంగా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఆశ్చర్యపరిచింది. ఐతే టాక్, రివ్యూలు గొప్పగా లేకపోయినా తట్టుకుని ఈ సినిమా అంత పెద్ద విజయం సాధించడానికి ఇందులోని పాటలు, శ్రీలీల గ్లామర్-డ్యాన్సులు ముఖ్య కారణం అనే చర్చ అప్పట్లో జరిగింది. ఇదే మాట ఆ సినిమా రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ దగ్గర ప్రస్తావిస్తే అతను ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. కేవలం హీరోయిన్ గ్లామర్, డ్యాన్సుల వల్ల సినిమా ఆడేస్తుందా అని అతను ప్రశ్నించాడు. శ్రీలీల 'ధమాకా' తర్వాత కూడా చాలా సినిమాలు చేసింది కదా.. వాటిలోనూ అందంగా కనిపించింది, అదిరిపోయే డ్యాన్సులూ వేసింది.. మరి అవన్నీ హిట్టయ్యాయా అని అతను ప్రశ్నించాడు. ఏ సినిమా అయినా బాగా ఆడిందీ అంటే అందుకు ప్రధాన కారణం కథేనని ప్రసన్న కుమార్ అభిప్రాయపడ్డాడు. ఒక సినిమాలో పాటు మహా అయితే 20 నిమిషాలు ఉంటాయని.. ఆ 20 నిమిషాలు ప్రేక్షకులకు మంచి ఫీలింగ్ వస్తే సినిమా ఆడేస్తుందా అని అతను ప్రశ్నించాడు. మిగతా రెండు గంటల పాటు కథను ఆసక్తికరంగా నడిపిస్తేనే ప్రేక్షకులు ఎంగేజ్ అవుతారని అతనన్నాడు. కథ బాగుండి అది సినిమాను డ్రైవ్ చేస్తే.. హీరోయిన్ గ్లామర్, డ్యాన్సులు లాంటివి బోనస్ అవుతాయని.. సినిమా ఇంకా పెద్ద స్థాయికి వెళ్లడానికి తోడ్పడతాయని ప్రసన్న అభిప్రాయపడ్డాడు. అంతే తప్ప హీరోయిన్ గ్లామర్, డ్యాన్సులతో ఏ సినిమా ఆడదన్నాడు.



# ఒకప్పుడు టాలీవుడ్ లవర్ బాయ్..

## ఇప్పుడేమో సినిమాలకే దూరం..

టాలీవుడ్ నటుడు తరుణ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దిగ్గజ నటి రోజా రమణి, నిర్మాత చక్రపాణి దంపతుల కుమారుడైన తరుణ్ గురించి అందరికీ తెలిసిన విషయమే. బాలనటుడిగా వెండితెరపై తన ప్రస్థానాన్ని ప్రారంభించిన తరుణ్, చిన్న వయసులోనే సినీ రంగంలోకి అడుగుపెట్టాడు. తెలుగు, తమిళం, మలయాళం అని తేడా లేకుండా అన్ని భాషల్లో నటించి ప్రేక్షకులను మెప్పించాడు. ఇక బాలకృష్ణ ఆదిత్య 369 సినిమాతో పాటు వెంకటేశ్ సూర్య ఐపీఎస్ వంటి చిత్రాలు తరుణ్‌కి బాలనటుడిగా మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. అయితే బాల నటుడిగానే కాకుండా కొన్ని రోజులు క్రికెటర్‌గా రాణించిన తరుణ్ 2000 సంవత్సరంలో నువ్వేకావాలి చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ సాధించడమే కాకుండా టాలీవుడ్‌లో స్టార్ నటుడిగా ఎదిగాడు. ఆ తర్వాత 'నువ్వు లేక నేను లేను', 'నువ్వే నువ్వే' వంటి సూపర్ హిట్‌లను అందుకున్నాడు. అయితే కెరీర్‌లో ఎక్కువగా ప్రేమకథా చిత్రాలపైనే దృష్టి సారించిన తరుణ్ లవర్ బాయ్‌ని ఇమేజ్‌ని తెచ్చుకోగా.. మాస్‌లో ఇమేజ్‌లో మాత్రం విఫలమయ్యాడు. దీంతో డిఫరెంట్‌గా ట్రై చేద్దాం అనుకున్న ప్రతిసారి ఆయన పరజయాలు చవిచూశాడు. ఇక చివరిగా ఆయన నటించిన చిత్రం ఇది నా లవ్ స్టోరీ. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ని నమోదు చేసింది. ఇక అప్పటినుంచి సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్నాడు తరుణ్. ఇక సినిమాలకు దూరమైన తరుణ్ ప్రస్తుతం బిజినెస్ రంగంలోకి దిగినట్లు తెలుస్తుంది. ఇక సినిమాలు వదిలేసిన తరుణ్ లైఫ్‌లో కూడా ఒక లవ్‌స్టోరీ ఉన్నట్లు తెలుస్తుంది. తరుణ్ నువ్వే కావాలి సినిమా సమయంలో ఒక హీరోయిన్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయ. సినిమా షూటింగ్ సమయంలో వీరిద్దరి మధ్య సన్నిహిత స్నేహం ఏర్పడినట్లు, అది తర్వాత ప్రేమగా మారి విడిపోయే స్థాయికి వచ్చిందని కొన్ని గాసిప్‌లు వచ్చాయి. అయితే, ఈ విషయంపై తరుణ్ లేదా ఆ నటి నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సినిమా తర్వాత ఎవరి కెరీర్ వారు చూసుకున్నారని సమాచారం. అయితే తరుణ్ ఆ హీరోయిన్‌ను మర్చిపోయి ఆ బాధ నుంచి కోలుకోవడానికి చాలా కాలం పట్టిందని ఇండస్ట్రీలో టాక్.



## అఖిల్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

## ఓటీటీకి 'ఏజెంట్'

టాలీవుడ్ యంగ్ హీరో అక్కినేని అఖిల్ నటించిన ఫుల్ యాక్షన్ చిత్రం 'ఏజెంట్'. 2023 ఏప్రిల్ 28న థియేటర్లలో రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. సురేందర్ రెడ్డి డైరెక్షన్‌లో తెరకెక్కించిన ఈ మూవీలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించారు. ఇందులో అఖిల్ సరసన సాక్షి వైద్య హీరోయిన్‌గా మెప్పించింది. అయితే అభిమానుల భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రాన్ని రూ . 70 కోట్లతో అనిల్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. అయితే ఈ మూవీ విడుదలై దాదాపు రెండేళ్లు కావొస్తోంది. కానీ ఇప్పటివరకు ఓటీటీకి రాలేదు. గతంలో సోనీలివ్‌లో స్ట్రీమింగ్‌కు రానుందని ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాలతో ఓటీటీ రిలీజ్ వాయిదా పడుతూనే ఉంది. గతంలో పలుసార్లు డేట్స్ అనౌన్స్ చేసినప్పటికీ స్ట్రీమింగ్‌కు రాకపోవడంతో అఖిల్ ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే తాజాగా అఖిల్ అభిమానులకు ఎట్టకేలకు ఓ గుడ్ న్యూస్ వచ్చేసింది. తాజాగా ఏజెంట్ మూవీ ఓటీటీ స్ట్రీమింగ్ తేదీని ఖరారు చేశారు. మార్చి 14వ తేదీ నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుందని వెల్లడించారు. ఈ విషయాన్ని ఓటీటీ సంస్థ సోనీ లివ్ అధికారికంగా ప్రకటించింది. దీంతో అక్కినేని ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# బ్యాడ్ డైరెక్టర్స్ గురించి ప్రశాంత్ నీల్



సౌత్ ఇండియాలోనే కాదు బాలీవుడ్ లోనూ చాలా క్రేజ్ ఉన్న దర్శకుల్లో ప్రశాంత్ నీల్ ఒకరు. కెజిఎఫ్ వల్ల ఆయన పేరు మారుమ్రోగిపోయింది. షారుఖ్ ఖాన్ పోటీని తట్టుకుని ఇమేజ్ లేని హీరోతో బ్లాక్ బస్టర్ సాధించడం గురించి అప్పట్లో బోలెడు మాట్లాడుకున్నారు. సలార్ సైతం భారీ విజయం నమోదు చేసుకుని ప్రభాస్ వన్ అఫ్ ది బెస్ట్ గా నిలిచింది. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో డ్రాగన్ (ప్రచారంలో ఉన్న టైటిల్) పనిలో బిజీగా ఉన్న ఈ క్రేజీ డైరెక్టర్ ఇంకో పది నెలల్లో సరికొత్త ప్రపంచాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాడు. ఇక బ్యాడ్ డైరెక్టర్స్ అని ఎవరిని అన్నాడో చూద్దాం. ఇటీవలే ఫిలిం స్టూడెంట్స్ కోసం అక్కినేని అమల నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ప్రశాంత్ నీల్ కొన్ని ఆసక్తికరమైన ముచ్చట్లు పంచుకున్నారు. " సినిమా చూడటం వేరు. తీయడం వేరు. 2014 ఉగ్రంకు ముందు ఇప్పటిదాకా సినిమాలు తీసినవాళ్లంతా బ్యాడ్ డైరెక్టర్స్ అనుకునే వాడిని. ఇండస్ట్రీలో నేనే మార్పు తేవాలని ఫీలయ్యేవాడిని. కానీ సెట్లోకి అడుగు పెట్టి షూటింగ్ స్టార్ట్ చేసి కొంత భాగం పూర్తయ్యాక అసలైన కష్టమంటే ఏంటో తెలిసొచ్చింది. నేను తీసింది పది మంది చూసినా చాలనుకునేవాడిని. టెన్నిస్ లాంటి ఫిలిం మేకింగ్ ని క్రికెట్ అనుకున్నా. పరిశ్రమలో టీమ్ వర్క్ ఉంటేనే విజయం వరిస్తుంది." చూశారుగా ప్రశాంత్ నీల్ తొలినాళ్లలో ఎలాంటి ఆలోచనలతో ఉన్నారో. సాధారణంగా ప్రాధమిక దశలో దర్శకుల ఆచరణలు ఇదే విధంగా ఉంటాయి. మనమే తోప్ అనుకుని కెమెరా, యాక్షన్ అంటూ మెగా ఫోన్ పట్టుకుంటారు. కానీ నీల్ చెప్పిన జీవిత సత్యం వింటే రియాలిటీ ఎంత భయపెట్టేలా ఉందో అర్థమవుతుంది.